ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -100 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం 24 జనవరి 2025

# దావోస్ లో ఏపీ బ్రాండ్

## పలు కంపెనీలతో సిఎం చంద్రబాబు వరుస భేటీలు - వేలకోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు

అమరావతి జనవరి 23 ఆంధ్ర ప్రగతి : ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలో అత్యుత్తమ స్థానంలో ఉందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆర్థిక సంస్కరణలు, సరైన సమయంలో సాంకేతికత అందిపుచ్చుకోవాలని సూచించారు. జనాభా వైవిధ్యం, సుస్థిర వృద్ధిరేటు, పటిష్టమైన విధానాలతో పాటు సరైన నాయకత్వంతో ఇండియా బ్రాండ్ బలంగా ఉందని పేర్కొన్నారు. దావోస్‌లో మూడో రోజు సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఎపి బృందం ప్రఖ్యాత కంపెనీల సిఇఒలు, సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. భారత దేశం బ్రాండ్ ఇప్పుడు చాలా స్టాం÷-రగ్ గా ఉందని, దావోస్ లో వివిధ రాష్ట్రాలు పెట్టుబడుల కోసం పోటీపడుతున్నాయని తెలియజేశారు. దేశం కోసం అందరం కలిసి పని చేస్తున్నామని, సిఎంలుగా వేర్వేరు పార్టీలకు చెందినా, ప్రజల కోసం ఐక్యంగా ఆలోచిస్తామని బాబు వివరించారుమిగతాది 2లో...




# ఏపీ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా?



అమరావతి జనవరి 23 ఆంధ్ర ప్రగతి :ఏపీ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా నియమితులయ్యే ఛాన్స్ ఉంది. 1992 బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డీజీగా బాధ్యతలు నిర్వరిస్తుస్తున్నారు. ప్రస్తుత డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో హరీష్ గుప్తాను తదుపరి పోలీస్ బాస్‌గా నియమించనున్నట్లు తెలుస్తోంది. తిరుమలరావు ప్రస్తుతం ఆర్టీసీ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పదవీ విరమణ తర్వాత ఆయన్ను ఆ పోస్టులో కొనసాగించే అవకాశం ఉంది.కాగా, సార్వత్రిక ఎన్నికల సమయంలో హరీష్ కుమార్ గుప్తాను ఏపీ డీజీపీగా ఎన్నికల సంఘం నియమించింది. దీంతో కొన్ని రోజుల పాటు ఆయన ఆ పోస్టులో కొనసాగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుమలరావును డీజీపీగా నియమించింది. ఆయన పదవీ విరమణ చేశాక సీనియారిటీ జాబితాలో 1991వ బ్యాచ్‌కు చెందిన అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ మొదటి స్థానంలో ఉంటారు. హరీష్ గుప్తా రెండో స్థానంలో ఉన్నారు.

### సరస్వతీ పవర్ ప్లాంట్‌కు కేటాయించిన

# అసైన్డ్ భూముల రద్దు

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

అమరావతి జనవరి 23 ఆంధ్ర ప్రగతి : ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సరస్వతీ పవర్ ప్లాంట్‌కు కేటాయించిన అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసింది. సరస్వతీ భూముల్లో అసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయన్న అధికారుల నివేదికతో చర్యలు చేపట్టింది. పల్నాడు జిల్లా మాచవరం మండలం వేమవరంలో సరస్వతీ పవర్ ఇండస్ట్రీస్ భూముల రిజిస్ట్రేషన్‌ను క్యాన్సిల్ చేసింది. వేమవరంలో 20 ఎకరాలు, పిన్నెల్లి గ్రామంలో 4.84 ఎకరాల అసైన్డ్ భూమి రిజిస్ట్రేషన్‌ను కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశాలతో అధికారులు రద్దు చేశారు. ఈ మేరకు పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రార్ సురేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ భూములు వెనక్కు తీసుకోవాలని ఆదేశించారు. కాగా, పల్నాడు జిల్లా జగన్ కుటుంబానికి సరస్వతీ పవర్ ఇండస్ట్రీస్ భూములు కేటాయించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 1,516 ఎకరాల భూముల్లో అటవీ, ప్రభుత్వ భూములు ఉన్నాయనే ఆరోపణలు వచ్చాయి. చెన్నయపాలెం, వేమవరం, పిన్నెల్లి, తంగెడ గ్రామాల్లో మొత్తం 1,250 ఎకరాలు రైతుల నుంచి సరస్వతీ పవర్ ప్లాంట్ యాజమాన్యం కొనుగోలు చేసింది. అయితే, అప్పటి నుంచి ఆ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేయలేదని స్థానికులు ఆరోపించారు. ఇదే భూముల్లో అటవీ శాఖ భూములు కూడా ఉన్నాయన్న వివాదంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం పర్యటించారు. ఈ వ్యవహారంపై మరింత లోతుగా దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు.మిగతాది 2లో...

# తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

**ముందుకొచ్చిన టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ**
**రూ.15,000 కోట్లతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ఎంవోయూ**
**సిఎం రేవంత్, శ్రీధర్‌బాబుల సమక్షంలో ఒప్పందం**

హైదరాబాద్,జనవరి 23 ఆంధ్ర ప్రగతి : తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ కొనసాగుతోంది. హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్‌ను అమెరికాకు చెందిన టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. రూ.15,000 కోట్లతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ఎంవోయూ కుదర్చుకుంది. 300 మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు కానుంది. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో రాష్ట్ర ప్రభుత్వంతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ప్రెసిడెంట్ సచిత్ అహూజాతో



సీఎం రేవంత్ రెడ్డి , ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఉన్నతాధికారులు ఈ ఒప్పందం చేసుకున్నారు. టిల్‌మాన్ గ్లోబల్ హోల్డింగ్స్‌తో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యం హైదరాబాద్ స్థాయిని మరింత పెంచుతుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం పట్ల టిల్‌మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ అధ్యక్షుడు సచిత్ అహూజా సంతోషం వ్యక్తం చేశారు.

మిగతా 2లో

# విశాఖ సెంటిమెంటును కాపాడేందుకే ప్యాకేజీ

**ఆర్థిక ప్యాకేజీతో తప్పిని ప్రైవేటీకరణ ముప్పు**
**కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ వివరణ**



2లో

# కాగ్నిజెంట్ నుంచి త్వరలో శుభవార్త

## సీఈవో రవికుమార్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ

cognizant

అమరావతి జనవరి 23 ఆంధ్ర ప్రగతి : కాగ్నిజెంట్ నుంచి త్వరలోనే ఏపీకి గుడ్‌న్యూస్ రాబోతోందని లోకేశ్ తెలిపారు. దావోస్ పర్యటనలో భాగంగా కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖ, విజయవాడ, తిరుపతిలో 2.2 మిలియన్ చదరపు అడుగుల కోవర్కింగ్ స్పేస్ అందుబాటులో ఉందని తెలిపారు. కాగ్నిజెంట్ గ్రోత్ స్ట్రాటజీ, ప్రాంతీయ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా విశాఖపట్నం వంటి టైర్-2 నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించాలని కోరారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి వాటిలో హైస్కిల్డ్ వర్క్ ఫోర్స్‌ను తయారుచేయడానికి ఏపీ ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించాలని లోకేశ్ విజ్ఞప్తిచేశారు. కాగ్నిజెంట్ టెక్నాలజీస్‌లో




పనిచేస్తోన్న 80వేలమంది ఉద్యోగులను టైర్ -1 నుంచి టైర్ -2 నగరాలకు మార్చేందుకు ప్రణాళికలు ప్రకటించామని కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.



# సింగపూర్ కాన్సుల్ జనరల్ తో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమావేశం

**పవన్ క్యాంపు కార్యాలయానికి వచ్చిన సింగపూర్ దౌత్యాధికారులు**
**పవన్ తో మర్యాదపూర్వక భేటీ**
**ఏపీ-సింగపూర్ సంబంధాల బలోపేతంగా దిశగా సమావేశం**

2లో

# విశాఖ సెంటిమెంటును కాపాడేందుకే ప్యాకేజీ

## ఆర్థిక ప్యాకేజీతో తప్పిన ప్రైవేటీకరణ ముప్పు  కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ వివరణ

భీమవరం,జనవరి 23 ఆంధ్ర ప్రగతి : విశాఖ సెటిమెంటును కాపాడుతూ...నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం భారీ ప్యాకేజీ ఇచ్చిందని కేంద్ర ఉక్కు, పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. రూ.11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజీ ప్రకటిస్తే అందులో రూ.10,300 కోట్లు క్యాపిటల్ షేర్స్ కింద, రూ.1,140 కోట్లు వర్కింగ్ క్యాపిటల్‌గా కేటాయించామన్నారు. ప్రైవేటీకరణ నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను మినహాయించి, ఆంధ్రుల సెంటిమెంట్ కాపాడేందుకు కేంద్రం ఈ ప్యాకేజీ ప్రకటించిందని చెప్పారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీనివాసవర్మ మాట్లాడారు. 'ఏపీ చరిత్రలో పరిశ్రమను కాపాడేందుకు ఇచ్చిన అతిపెద్ద ప్యాకేజ్ ఇది. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సాధించే అవకాశం



కలిగినందుకు ఆంధ్రుడిగా గర్విస్తున్నా. దేశంలో స్టీల్ ఉత్పత్తి పెంచాలనేదే ప్రధాని మోదీ లక్ష్యం. ప్రస్తుతం నవంబర్, డిసెంబర్ జీతాలే రూ.230 కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయి. అతి త్వరలో స్టీల్ ఎ÷-లాంట్ ఉద్యోగుల వేతన బకాయిలు చెల్లిస్తాం. ప్రైవేటీకరణ ప్రకటించాక కూడా వెనక్కు తగ్గి, భారీగా ప్యాకేజీ ప్రకటిస్తే ఇంకా కొందరు దుర్మార్గపు ఆరోపణలు చేస్తున్నారు. భవిష్యత్తులో విశాఖ స్టీల్ఎ÷-లాంట్‌కు మరో భారీ ప్యాకేజీ కూడా ఇస్తామని కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామి ప్రకటించారు. వైజాగ్ స్టీల్ ఎ÷-లాంట్ ప్రైవేటీకరణ కాదు. సెయిల్‌లో స్టీల్ ప్లాంట్ విలీనం చేయడం జరగదు. నష్టాల నుంచి బయటకు తీసుకొచ్చాక అప్పగించమని సెయిల్ చెప్పింది. ఈ నెలాఖరులోగా ముడిసరకు తీసుకొచ్చి, ఉత్పత్తి ప్రారంభిస్తాం. ఆగస్ట్ నెలాఖరుకి పూర్తి సామర్థ్యం పెంచి స్టీల్ ఎ÷-లాంట్‌ను నష్టాల బాటలోంచి లాభాల్లోకి తీసుకొస్తాం. సొంత గనులు లేకపోయినా వైజాగ్ స్టీల్ లాభాల్లో నడిచిన రోజులు ఉన్నాయి. దేశంలోని జిందాల్, జేఎస్‌డబ్ల్యూ వంటి ఎ÷-లాంట్‌లకూ సొంత గనులు లేవు.. అయినా లాభాల్లో ఉన్నాయి. సొంత గనులు ఉంటే నష్టాలు రావనేది వాస్తవం కాదని శ్రీనివాసవర్మ అన్నారు.

# 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి

### అందుకు అనుగుణంగా శరవేగంగా పనులు

### సిఎం చంద్రబాబు లక్ష్యం కూడా అదే

### డయాఫామ్ పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల



పోలవరం, జనవరి 23 ఆంధ్ర ప్రగతి : 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు చేస్తున్నామని, సీఎం చంద్రబాబు కూడా అదే లక్ష్యంతో ఉన్నారని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పోలవరం ప్రాజెక్టులో ప్రధానమైన డయాఫ్రమ్ వాల్ పనులను ఆయన పరిశీలించారు. యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. బెంటో నైట్ మిశ్రమం ఎ÷-లాంటుతో పాటు సమీపంలోని ప్రయోగశాలను సందర్శించి ప్యానెల్ తవ్వకాల్లో వస్తున్న మెటీరియల్‌ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇటీవల నిర్వాసితుల ఖాతాలకు రూ.వెయ్యి కోట్లు జమచేశామన్నారు. ఫిబ్రవరి 1 నుంచి 2వ కట్టరు పని ప్రారంభిస్తుందని.. మూడో కట్టరు ఏప్రిల్ నాటికి అందుబాటులోకి వస్తుందని చెప్పారు. మూడు కట్టర్ల ద్వారా త్వరితగతిన డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తామని, నిర్వాసితులకు కూడా పూర్తి న్యాయం చేస్తామని రామానాయుడు అన్నారు. నూతన డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును అధికారులు మంత్రికి వివరించారు. జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో విధ్వంసం జరిగిందని ఆయన ఆరోపించారు. సీఎం చంద్రబాబు షెడ్యూల్ ప్రకటించినట్లుగానే జనవరిలోనే డయా ఫ్రం వాల్ పనులు మొదలుపెట్టాం.. డయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు సగం పూర్తవ్వగానే, ఈసీఆర్ఎఫ్ డ్యాం పనులు కూడా మొదలుపెడతాం అని ఆయన అన్నారు. గతంలో 18 నెలలు కష్టపడి చంద్రబాబు డయా ఫ్రం వాల్ నిర్మిస్తే, జగన్ విధ్వంసం చేశాడు. జగన్ తుగ్లక్ పాలన ఫలితంగా పోలవరం ప్రాజెక్ట్ మరో 20 ఏళు ళ్ళ వెనక్కి వెళ్ళిపోయిందని ఆయన విమర్శించారు. పాత డయా ఫ్రంవాల్ బదులు కొత్త డయా ఫ్రం వాల్ నిర్మాణం వల్ల మరో వెయ్యి కోట్లు అదనపు భారం పడింది. ఏడేళ్ళ క్రితం పోలవరం నిర్వాసితులకు రూ. 800 కోట్లు పరిహారం అందించిన చంద్రబాబే మరలా ఇప్పుడు మరో రూ. 1000 కోట్లు పరిహారం అందించారని వెల్లడించారు. 2019 ఎన్నికల ముందు పోలవరం నిర్వాసితులకు అదనంగా రూ. 10 లక్షల రూపాయల పరిహారం అందిస్తానని చెప్పి? గెలిచాక జగన్ నిర్వాసితులను మోసం చేశాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేంద్రాన్ని ఒప్పించి రూ. 12159 కోట్లు తీసుకొచ్చాం అని మంత్రి అన్నారు. నిర్వాసితులకు న్యాయం జరిగేలా, ప్రాజెక్టు నిర్మాణంతో పాటే, సమాంతరంగా పునరావాస కాలనీలు సైతం నిర్మిస్తాం. పోలవరం ప్రాజెక్టు పనులను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసి, గోదావరి జలాలను ఇటు ఉత్తరాంధ్ర, అంటు రాయలసీమకు తీసుకెళ్తాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేయడంతో పాటు నిర్వాసితులకు పూర్తి న్యాయం చేస్తాం అని స్పష్టం చేశారు నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

# దావోస్ ఖర్చెంత?... పెట్టుబడులు ఎన్ని?: అంబటి రాంబాబు

అమరావతి జనవరి 23 ఆంధ్ర ప్రగతి : %ఏపీలోని కూటమి సర్కార్ కు దావోస్ పర్యటనపై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. దావోస్ నుంచి ప్రభుత్వం ఎన్ని పెట్టుబడులు తెచ్చిందని, అక్కడికి వెళ్లి రావడానికి ఎంత ఖర్చు చేసిందని ఆయన ప్రశ్నించారు.

"దావోస్ వెళ్ళిరావడానికి ప్రభుత్వం ఎంత ఖర్చు చేసింది? దావోస్ నుంచి పెట్టుబడులు ఏమేరకు



తెచ్చారు? తెలియపరిస్తే వినాలని ఉంది!" అంటూ అంబటి ట్వీట్ చేశారు. కాగా, సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు మంత్రి నారా లోకేశ్ దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో సదస్సులో పాల్గొన్న విషయం తెలిసిందే.

నాలుగు రోజుల పాటు అక్కడ వరుస సమావేశాలతో బిజీగా గడిపిన చంద్రబాబు ఇవాళ తిరుగు పయనం కాగా, మంత్రి లోకేశ్ ఇంకా అక్కడే ఉన్నారు.

# దావోస్ లో ఏపీ బ్రాండ్

(మొదటి పేజీ తరువాయి)

మేమంతా వేర్వేరు రాజకీయ పార్టీలకు చెందిన వారిమైనప్పటికీ భారత్ కోసమే పని చేస్తున్నామన్నారు. తాము దావోస్ నుంచి టెక్నాలజీని తీసుకెళ్లడానికి రాలేదని, ప్రపంచానికే మా దేశం టెక్నాలజీని అందజేస్తోందని, అది మా భారతీయుల సత్తా అని ప్రశంసించారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తోందని, గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ విశేష కృషి చేస్తోందని బాబు స్పష్టం చేశారు. దాదాపు అన్ని టెక్ కంపెనీల సిఇఒలు భారత సంతతికి చెందినవారే ఉన్నారని, సాంకేతికతను ముందుగా అందిపుచ్చుకున్న దేశంగా భారత్ ప్రయోజనాలు పొందుతోందన్నారు. వ్యాపార దక్షత, నైపుణ్యాలు ఉన్న యువత, జనాభా ఎక్కువగా ఉండటం భారత్ కు వరాలని సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచం మొత్తానికి ఇండియా సేవలందిస్తోందని, ప్రపంచంలో అన్ని ప్రాంతాల ప్రజలకు అత్యంత ఆమోదయోగ్యులు భారతీయులే ఉన్నారని చంద్రబాబు తెలియజేశారు.

# తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో ఉన్న మౌలిక సదుపాయాలు, దార్శనిక నాయకత్వం తమను ఆకట్టుకుందని సచిత్ అన్నారు. అలాగే.. హైదరాబాద్‌లో 5000 కోట్ల పెట్టుబడులకు అమెరికా సంస్థ ఉర్సా క్లస్టర్స్ ముందుకొచ్చింది. ఉర్సా క్లస్టర్స్ రాష్ట్రంలో అత్యాధునిక అర్టిఫిషియల్ డేటా సెంటర్ హబ్‌ను ఉర్సా క్లస్టర్ స్థాపించనుంది. ఒప్పందంపై ఉర్సా క్లస్టర్ సీవోవో సతీష్ అబ్బూరి, సీఆర్వో ఎరిక్ వార్నర్ సంతకం చేశారు. అలాగే హైదరాబాద్‌లో మరో డేటా సెంటర్ కూడా ఏర్పాటు కానుంది. బ్లాక్ స్టోన్ సంస్థ రూ.4,500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్‌లో 150 మెగావాట్ల డేటా సెంటర్‌ను బ్లాక్ స్టోన్ ఏర్పాటు చేయనుంది. ఏఐ ఆధారిత సేవలను డాటా సెంటర్ అందించనుంది. కాగా.. ముఖ్యమంత్రి దావోస్ పర్యటన విజయవంతంగా కొనసాగింది. అనేక ప్రముఖ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చాయి. దాదాపు 10 ప్రముఖ కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదరగా.. 46 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇక నేటితో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ముగియనుండటంతో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. దీంతో ఆయన శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.

## సరస్వతీ పవర్ ప్లాంట్‌కు కేటాయించిన అసైన్డ్ భూముల రద్దు

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం పవన్ ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం సదరు భూముల్లో పూర్తి స్థాయి సర్వే చేపట్టింది. గత నవంబరులో అసైన్డ్ ల్యాండ్స్‌కు సంబంధించిన వ్యవహారంపై రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగానే వేమవరం, పిన్నెల్లి గ్రామాల్లో 24.84 ఎకరాల అసైన్డ్ ల్యాండ్ ఉన్నట్లు గుర్తించారు. ఈ భూములు రద్దు కోరుతూ నివేదిక ఇవ్వడంతో సరస్వతి పవర్ ప్లాంట్స్ భూమిలోని అసైన్డ్ ల్యాండ్స్ రిజిస్ట్రేషన్ రద్దు చేశారు.

# సింగపూర్ కాన్సుల్ జనరల్ తో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమావేశం





అమరావతి జనవరి 23 ఆంధ్ర ప్రగతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ సింగపూర్ దౌత్యాధికారులతో సమావేశమయ్యారు. సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్, సింగపూర్ కాన్సుల్ వైష్ణవి వాసుదేవన్ ఇవాళ ఉదయం క్యాంపు కార్యాలయానికి వచ్చారు. పవన్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరుదేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు, ప్రజల సహకార, సంయుక్త అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఈ భేటీపై సింగపూర్ దౌత్య కార్యాలయం కూడా ఓ ప్రకటన విడుదల చేసింది. విజయవాడలో ఘనమైన ఆతిథ్యం ఇచ్చినందుకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని పేర్కొంది. సింగపూర్-ఆంధ్రప్రదేశ్ మధ్య సుదీర్ఘ మైత్రి ఉందని వెల్లడించింది. ఏపీ-సింగపూర్ సంబంధాల బలోపేతం దిశగా ఈ సమావేశం జరగడం అభినందనీయమని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ పేర్కొన్నారు.

# బడ్జెట్ ప్రజలఆకాంక్షలు అందుకునేనా ?



అమరావతి జనవరి 23 ఆంధ్ర ప్రగతి : మరికొన్ని రోజుల్లో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఫిబ్రవరి1న బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్ మరోమారు సిద్దంగా ఉన్నారు. ఎప్పటిలాగే ఈ సారి బడ్జెట్ సమావేశాలు ఉంటాయా లేక మరేమైనా అద్భుతాలు ఉంటాయా అన్నది ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే ఇన్‌కమ్ ట్యాక్స్, జిఎస్టీ, నిరుద్యోగం, రూపాయి పతనం, ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల వంటివి దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. ఈ క్రమలంఓ అధికార, విపక్షాలు బాధ్యతగా ముందుకు సాగాల్సిన సమయమిది. పార్లమెంట్ అనగానే విమర్శలు, ప్రతి విమర్శలతో కాలయాపన చేయడం, వాకౌట్లు చేయడం, ఆందోళనలకు దిగడం సరికాదు. మారుతున్న కాలానుగుణంగా ప్రజల అవసరాల మేరకు ప్రతిపక్షాలు ఆయా అంశాలపై చర్చలు జరిగి ప్రభుత్వం నుంచి సమాధానం రాబట్టే ప్రయత్నాలు చేయాలి. పార్లమెంటులో ఒకకో సమస్యపై చర్చకు ఒక్కో విధానం ఉంది. అంతేతప్ప తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్న చందంగా విపక్షం వ్యయహరించరాదు. ఇక అధికార పక్షం కూడా తామంతా గత పదేళ్లుగా బ్రహ్మాండంగా పనిచేశామని, భారత్‌ను ఉద్ధరించామన్న ధోరణి నుంచి బయటపడాలి. ప్రజలు ఏం కోనుకుంటున్నారో గుర్తించాలి. అంతర్గత చర్చలకు అవకాశం ఇవ్వాలి. వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతున్నా..ప్రజల్లో మాత్రం వికసిత జీవితాలు కనిపించడం లేదు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం బలంగా ఉంది. పేదల అభివృద్ధి అటేనే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే పేదలు బాగుపడాలి. కానీ పేదలు మరింత పేదలుగా మారుతున్నారు. మధ్యతరగతి ప్రజలు పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారు. ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో చర్చించాలి. ధరల పెరుగుదలను చూస్తుంటే ప్రభుత్వాలు ఎంత అధ్వాన్నంగా పాలన చేస్తున్నాయో గమనించాలి. నిత్యావసర ధరలు, ఔషధాల ధరలు అడ్డదిడ్డంగా పెరుగుతున్నాయి. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పడం కన్నా, గ్రామాలకు వెళ్లి నిరూపించాలి. ఎంపిలు దూడూ బసవన్నల్లాగా తలూపకుండా సమస్యల పై చర్చించాలి. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, సకాలంలో రుణాలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి. అందుకే బడ్జెట్‌లో విస్తృత చర్చ జరగాలి. అలాగే సామాన్యులు బతకడమెలా అన్నది పాలకులు ఆలోచించినప్పుడే దేశ ఆర్థికవృద్ధి సాధ్యం కాగలదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగి నప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించ బోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొంటూ..రాజకీయ పబ్బం గడుపుతున్నారు. విజన్ డాక్యుమెంట్ల పేరుతో ఇంకెంతోకాలం వంచించలేరు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్న వారు అందుకు తగ్గట్లుగా ప్రణాళికలు సిద్దంచేయాలి. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ మోతలను సంస్కరించాలను కోవడం లేదు. ఆదాయపన్నును పరిశీలించడం లేదు. ఇవన్నీ కూడా బడ్జెట్‌లో చర్చించాలి. కేవలం లెక్కలు చెప్పి బుకాయించడం కుదరదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గుర్తించాలి. అధికారులు వేసే లెక్కలకు తలూపడం కాకుండా క్షేత్రస్థాయి సమస్యలను చర్చించినప్పుడే వికసిత భారత్ సాధ్యం కాగలదు. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల నుంచి లక్షా 70వేల కోట్ల వరకు చూసి మురిసిపోతున్నారు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించినా, జిఎస్టీ లాంటి పన్నులు మోత మోగిస్తున్న తీరు ప్రజల దివాళాను సూచిస్తోంది. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో జీవిస్తున్నారు. మంచి రోజులు వస్తాయన్న నమ్మకంతో బతుకుతున్నారు. అలాంటి వారికి బడ్జెట్ స్వాంతన కావాలి. ప్రజల కొనుగోలు శక్తి పెరగాలి. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావాలి. బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. ఇవన్నీ కూడా బడ్జెట్ పద్దుల్లో చర్చించాల్సి ఉంది. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. అప్పుడే సామాన్యులకు అండగా ప్రభుత్వం ఉందన్న నమ్మకం కలుగుతుంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 24 జనవరి 2025

# కేరింతలు, ఉత్సాహంతో నంది బాలోత్సవాలు..!

## -విజయవంతంగా ముగిసిన నంది బాలోత్సవాలు.

## -పలు సాంస్కృతిక నృత్య కార్యక్రమాల్లో పాల్గొన్న 5 వేల మంది విద్యార్థులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 23: నంద్యాల జిల్లా కేంద్రంలో నంది బాలోత్సవాలు ఉత్సాహభరితాంగా.. కేరింతలు కేకల మధ్య ఉల్లాసంగా జరిగాయి.. రెండు రోజులపాటు నిర్వహించిన నంది బాలోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వివిధ పాఠశాలలకు చెందిన 5వేల మంది విద్యార్థులు రెండు రోజులపాటు పలు రకాల ప్రదర్శనలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.రెండవ రోజు జరిగిన నంది బాలోత్సవాలలో ఫ్యాన్సీ డ్రెస్, క్లాసికల్ డాన్స్ జానపద నృత్యము, దేశభక్తి గీతాలు, జానపద గీతాలు, కోలాటం, మట్టితో బొమ్మలు తయారీ, స్పెల్బీ, మ్యాప్, క్విజ్, మెమోరి టెస్ట్,తెలుగు, ఇంగ్లీష్ లో ఉపన్యాసం, పద్యం, పద్యభావం,తదితర కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభకను కనపరిచారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థులకు డిఇఓపి జనార్ధన్ రెడ్డి ఇండస్ ఆసుపత్రి ప్రముఖ వైద్యులు కార్డియాలజిస్ట్ డాక్టర్ క్రాంతి చైతన్య పలువురు చేతులమీదుగా మెమొంటోలు ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి పి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా నంది బాలోత్సవాలు ఉండబోతున్నాయని పేర్కొన్నారు నంద్యాల జిల్లాలో కనివిని ఎరగని రీతిలో నంది బాల ఉత్సవాలు రెండు రోజులపాటు జరిగాయని ఈ బాలసవాల్లో ఎంతోమంది విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమన్నారు. జిల్లాకే గర్వకారణంగా ఉందని బయట ఉన్న విద్యార్థుల కూడా ఈ కార్యక్రమం ద్వారా ఉత్తేరణ చెంది భవిష్యత్తులో ఎక్కువమంది విద్యార్థులు పాల్గొనడానికి ఉపయోగపడుతుందన్నారు ఇలాంటి కార్యక్రమాల్లో తాను కూడా భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు

బాలోత్సవాల వద్ద వచ్చిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నంది బలోత్సవాల నిర్వాహకులు శంకరయ్య,వహీలాలి,భాన్కర్ రావు,లక్ష్మణ్, ప్రసాద్ గోపాల్, ఎం ఆర్ నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ నష్టపరిహార పెంపును పరిశీలిస్తాం.

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 23: జాతీయ రహదారి 340 సి ప్యాకేజీ కింద పెండింగ్ లో ఉన్న నష్టపరిహార పెంపును పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో పెండింగ్ లో ఉన్న భూ సేకరణ క్లెయిమ్స్ ల నష్టపరిహార పెంపు విషయంపై జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 340 సి ప్యాకేజీ కింద జూపాడుబంగ్లా మండలం మండ్లేమ్ గ్రామానికి సంబంధించి 20.26 ఎకరాలలో 49 భూ సేకరణ బాధితులకు సంబంధించిన క్లెయిమ్స్ లకు సంబంధించిన నష్టపరిహార పెంపు అంశంపై పరిశీలిస్తామన్నారు. జాతీయ రహదారులు, భూ సేకరణ అధికారులు, సంబంధిత రైతులు వివరించిన అంశాలను పరిగణలోకి తీసుకొని నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కోల్పోయిన స్ట్రక్చర్లు, దెబ్బతిన్న పంటలు, కమర్షియల్ పంటలు తదితరాలన్నీ సంబంధిత తాసిల్దార్ నుండి నివేదికలు తెప్పించుకుని పరిశీలిస్తామన్నారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించి జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూములకు రిజిస్ట్రేషన్, మార్కెట్ ధరలను తీసుకొని ధరలను నిర్ధారిస్తామన్నారు. ఈ క్రమంలోనే భాగంగా 49 భూ సేకరణ బాధితులకు సంబంధించిన క్లెయిమ్స్ ల నష్టపరిహార పెంపు కూడ నిశితంగా పరిశీలిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎన్హెచ్ తాసిల్దారులు ఆల్ఫ్రెడ్, సువర్ణ, ఎన్ హెచ్ అధికారులు, బాధిత రైతులు పాల్గొన్నారు.

# మహిళా కౌలు రైతుకు జైవిక్ ఇండియా అవార్డు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 23: జిల్లాలో పెద్ద ఎత్తున ప్రకృతి సాగు, సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించిన బనగానపల్లి మండలం ఎనకండ్ల గ్రామానికి చెందిన సి.లతకు జైవిక్ ఇండియా అవార్డు దక్కింది.

జిల్లా రైతు సాధికారత సంస్థ 2024 సంవత్సరానికి ఐదవ జైవిక్ ఇండియా అవార్డ్స్ లో నామినేట్ అయినవారిలో ఉత్తమా మహిళా కౌలు రైతు వ్యాపారవేత్తగా గుర్తించి ఈనెల 22వ తేదీన బెంగళూరులో అవార్డును ప్రధానం చేశారు. అవార్డుతో పాటు 50 వేల రూపాయల నగదు బహుమతిని కూడా అందుకున్నారు. సంబంధిత బహుమతి మొత్తాన్ని ప్రకృతి వ్యవసాయం కోసం వినియోగిస్తామని మహిళా కౌలు రైతు సి.లత తెలిపారు. గత ఆరు సంవత్సరాల నుండి ప్రకృతి వ్యవసాయం చేస్తున్నానని ఆమె తెలిపారు. ఒకటిన్నర ఎకరాలో ఏ గ్రేడ్ వరి, అర్ధ ఎకరాలో కూరగాయల పంటలు వేస్తున్నానని తెలిపారు. ఇందుకు సంబంధించిన జైవిక్ అవార్డు సర్టిఫికెట్ ను గురువారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి చేతుల మీదుగా అందుకున్నారు.

# దేశభక్తికి నిలువెత్తు రూపం నేతాజీ.

## -నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 23: స్వాతంత్రం కోసం పోరాడిన భారతదేశ కీర్తి కిరీటం, మరణం లేని అమరుడు భారత్కు ఆయుధాలతో పోరా దడం తెలుసుకొని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి అన్నారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి ని డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఆధ్వర్యంలో స్థానిక జగజ్జనని నగర్ లో ఉన్న కార్యాలయంలో సంస్థ వ్యవస్థాపకులు డిపి మస్తాన్ వలి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా మస్తాన్ వలి మాట్లాడుతూ...... స్వాతంత్ర పోరాటంలో దేశం గర్వించే విధంగా బ్రిటిష్ వారిపై అలుపెరగని పోరాటం చేసిన గొప్ప వీరుడని అన్నారు. భారతదేశం స్వాతంత్రం కోసం తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడారని అన్నారు. సొంత గడ్డపై ఆజాద్ హింద్ ఫౌజ్ ను ఏర్పాటు చేసే ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసిన గొప్ప వీరుడని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ఏపీ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సభ్యులు ఖాదర్ బాషా హుస్సేన్,నబి రసూల్, ఆరిఫ్, అనిత,పర్వీన్, జైనాభి, తదితరులు పాల్గొన్నారు.

# అభిరుచి మధు ఆధ్వర్యంలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 23: భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా కార్యాలయంలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా జిల్లా కార్యాలయంలో జరుపుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు మాట్లాడుతూ 1887 జనవరి 23న కటక్ లో ఒక సంపన్న కుటుంబంలో జన్మించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇండియన్ సివిల్ సర్వీస్ ఉద్యోగం విడిచిపెట్టి దేశ స్వతంత్రం కోసం కథనరంగంలోకి దూకిన ధైర్యశాలి. ఆ మహనీయుని గురించి చెప్పాలంటే బ్రిటిష్ వారిని మన దేశం నుండి తరిమి కొట్టడానికి సైనిక శక్తి సాధ్యమవుతుందని ఇండియన్ నేషనల్ ఆర్మీ ని స్థాపించాడు. ఎంతోమంది యువకులను స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనటం చేశాడు. నేతాజీ ఒకటే మాట దేశం కోసం చెప్పడం జరిగింది. మీరు మీ రక్తాన్ని ఇవ్వండి.నేను మీకు స్వాతంత్రం ఇస్తాను అని ధైర్యంగా దేశ ప్రజలకు చెప్పడం జరిగింది ఈ జయంతి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మాజీ పట్టణ అధ్యక్షుడు కసెట్టి చంద్రశేఖర్ ఒకటో పట్టణ అధ్యక్షుడు ఇనుగురి రమేష్ బాబు. మూడవ పట్టణ అధ్యక్షుడు లక్ష్మి రెడ్డి ఉపేంద్ర నాథ్ రెడ్డి. గోస్పాడు మండల అధ్యక్షుడు. మధు గోపాల్. బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రమల బాలముని యూత్ నాయకుడు వంశీ గౌడ్ స్వామి రెడ్డి తదితరులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా విద్యాశాఖమంత్రి నారాలోకేశ్ జన్మదిన వేడుకలు.

## -ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప.

## -కర్నూలు లో ఘనంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు.



ఆంధ్ర ప్రగతి కర్నూలు జనవరి 23: మానవ వనరుల శాఖ అభివృద్ధి,ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప అధ్యక్షత వహించగా రాష్ట్ర శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట రాముడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర గిరిజన విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటపతి,టీడీపీ రాష్ట్ర నాయకుడు బత్తిని లోకునాథ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాలి వాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు,టీడీపీ గిరిజన విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటపతి, టిడిపి రాష్ట్ర నాయకుడు బత్తిని లోకునాథ్, టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప లు మాట్లాడుతూ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ బాబు విద్యా రంగంలో విప్లవాత్మక మార్పుకోసం కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో భారీ పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ సమస్యలు లేకుండా చేసేందుకు కీలకంగా వ్యవహరిస్తున్నారని,క్షణం తీరిక లేకుండా రాష్ట్ర భవిష్యత్ కోసం శ్రమిస్తున్నారని ,రాజకీయంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా కూటమి ప్రభుత్వం సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్,గిరిజన నాయకుడు రాజారామ్ నాయక్,ఏ ఎస్ ఏ రాష్ట్ర కార్యదర్శి మధుకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

# వివిధ పోలీస్ స్టేషన్ లలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు.

## -అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన పోలీసులు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జనవరి 23: నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా నంద్యాల జిల్లాలోని వివిద పోలీసు స్టేషన్ ల పరిదులలో స్కూల్ మరియు కళాశాలలో సంబందిత పోలీసు అధికారులు వారి సిబ్బంది సహాయంతో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కొరకు అవగాహన కార్యాక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా పోలీసు అదికారులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చాలా మంది వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు. హెల్మెట్ ధరించకపోవడం మరియు ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడంతో ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ట్రాఫిక్ రూల్స్‌పై చాలా మందికి అవగాహన ఉంది. కానీ నిర్లక్ష్యంతో పాటించడం లేదు. ప్రధానంగా హెల్మెట్ ధరించకపోవడంతో అనేక మంది మరణిస్తున్నారు. జిల్లాలో పోలీసు అధికారులు స్కూళ్లు, కాలేజీలతో పాటు ముఖ్యమైన కుడల్లలో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నారు. రోడ్డుప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖా పనిచేస్తుందని కావున వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్,రోడ్డు భద్రత నిభందనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం సైబర్ క్రైమ్ నేరాల గురించి మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింక్‌లపై క్లిక్ చేసేటప్పుడు లేదా డౌన్‌లోడ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. వ్యక్తిగత సమాచారాన్ని లేదా ఓటీపీలను ఎవరితోనూ పంచుకోకూడదు. మొబైల్ దొంగతనం, సైబర్ క్రైమ్, ఫేక్ లోన్ యాప్స్ మోసాల గురించి వివరించి, వాటిని ఎలా ఎదుర్కోవాలో ముందస్తు జాగ్రత్తలను వివరించారు.

1.ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆద్వర్యంలో మున్సిపల్ టౌన్ హాల్ నందు.
2.బండి ఆత్మకూరు ఎస్సై జగన్ మోహన్ రాఘవేంద్ర పబ్లిక్ స్కూల్ నందు.
3.గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి రాజరాజేశ్వరి స్కూల్ నందు.
4.ఆత్మకూరు డి.ఎస్.పి రామంజి నాయక్ మరియు ఇన్స్పెక్టర్ రాము ప్రభుత్వ పాఠశాల నందు.
5.బేతంచర్ల ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు రెడ్ కాలేజీ నందు.
6.సిరివెళ్ల ఇన్స్పెక్టర్ వంశీధర్ విమల హై స్కూల్ యెర్రగుంట్ల నందు.
7.బ్రాహ్మణకోట్కూర్ ఎస్సై తిరుపాల్ మోడల్ స్కూల్ నందు.
8.ఆళ్లగడ్డ ఎస్సై నాగీణ కే పి జి హై స్కూల్ నందు.
9.డోన్ ఎస్సై మమత మోడల్ స్కూల్ నందు.
కొత్తపల్లి ఎస్సై కేశవ గవర్నమెంట్ హై స్కూల్ నందు.
10.ఉయ్యాలవాడ ఎస్సై వెంకటేశ్వర్లు మోడల్ స్కూల్ నందు.
11.రుద్రవరం ఎస్సై భూపాలుడు జడ్పీహెచ్ స్కూల్ నందు.
12.ముచ్చుమర్రి ఎస్సై జెడ్ పి హెచ్ స్కూల్ నందు.
13. ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై హరిప్రసాద్ కందుకూరు మోడల్ హై స్కూల్ నందు....

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ , కారు నడిపేవారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి.

మూలమలుపుల వద్ద రోడ్డు దాటకూడదు. మద్యం సేవించి వాహనాలు నడపరాదు. ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న చోట ఓవర్‌టేక్ చేయొద్దు. అతివేగంగా వాహనం నడిపితే అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. డ్రైవింగ్ చేసే సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడడం చెయ్యరాదు. రాత్రివేళల్లో విధిగా డిప్పర్ వాడాలి.

లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన మరియు ఎవరైనా మైనర్ లు వాహనం నడిపితే వాహనాన్ని సీజ్ చేసి వారి తల్లిదండ్రుల పై కేసు నమోదు చేయాల్సి ఉంటుంది. ద్విచక్ర వాహనంలో ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, రహదారిపై మీ కళ్ళ ముందు ఏదైనా అనుకోని సంఘటన జరిగితే వెంటనే డయల్ 100/112 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ప్రతి ఒక్కరూ బాధ్యత గల పౌరులుగా రహదారి భద్రత నియమాలను పాటించి మెరుగైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# రోడ్లకు, కాలువలకు, పైప్ లైన్ పనులకు

## భూమి పూజ చేసి ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 23:
నంద్యాల టౌన్ లో 17వ వార్డు విశ్వనగర్,18 వ వార్డు ఎన్జీవోస్ కాలనీ, 19వ వార్డు పొన్నపురం కాలనీ, 21 వ వార్డు నూనెపల్లి, 32వ వార్డు క్రాంతి నగర్, 22 వ వార్డు రైతు నగర్,33 వ వార్డు జ్ఞానాపురం, 42 వ వార్డు పెద్ద బండ, 08 వ వార్డు ఉప్పరపేటలో నూతన సీసీ రోడ్లకు , డ్రైనేజీ కాలువలకు , మున్సిపాలిటీ వాటర్ పైప్ లైన్లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో రోడ్లు కాలువలు మంచినీటి వసతి లేక ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందన్నారు. ఆ సమస్యలను గమనించిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యను పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ఆంధ్రప్రదేశ్ ని నవ్యాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే దిశలో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రోడ్లను , కాల్వలను , మున్సిపాలిటీ పైప్ లైన్ పనులను ప్రారంభించడం జరిగిందని అందులో భాగంగానే నంద్యాలలో పలు వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , మున్సిపల్ చైర్పర్సన్ మాబునిసా, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి మరియు టిడిపి వార్డు ఇంచార్జ్ లు, టిడిపి వార్డు అధ్యక్షులు, కౌన్సిలర్లు , మాజీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మైనార్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్.!

**-రూ. 40.22 కోట్లు విడుదల. -2024-2025కు ట్యూషన్ ఫీజు చెల్లింపులు.**

**-రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి.**



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 23:
రాష్ట్రంలోని మైనారిటీ విద్యార్థులకు 2024-2025 విద్యా సంవత్సరానికి ఫీజు రీయింబర్స్ మెంట్ కింద ట్యూషన్ ఫీజు చెల్లింపులకు రూ. 40.22 కోట్లు మొత్తాన్ని విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. మైనారిటీ సంక్షేమ శాఖ బడ్జెట్ అంచనాలలో భాగంగా ప్రస్తుత విద్యా సంవత్సరం ఫీజు రీయంబర్స్ మెంట్ కింద ఖర్చును తీర్చడానికి 2024-25 బడ్జెట్ ఎస్టిమేట్ నుండి, త్రైమాసిక నియంత్రణను సడలించి, బడ్జెట్ విడుదల చేయడం జరిగిందన్నారు. ముస్లిం మైనారిటీ విద్యార్థుల కోసం రూ. 37.88 కోట్లు, క్రిస్టియన్ మైనార్టీ విద్యార్థుల కోసం రూ. 2.34 కోట్లు మొత్తం రూ. 40.22 కోట్లు మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మైనార్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ కింద ట్యూషన్ ఫీజు చెల్లింపులకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ముస్లిం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ల ద్వారా అర్హులైన మైనారిటీ విద్యార్థులకు విడుదలచేయబడతాయని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# 13 వ రోజు పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహధారుద్య పరీక్షలు.

**కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 280 మంది అభ్యర్థులు ఎంపిక.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ జనవరి 23:
పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు %ూ్రూ్రూ% రెండవ బెటాలియన్ లో 13 వ రోజు దేహదారుద్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.
ఈ దేహాదారుద్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఐపియస్ గారు దగ్గరుండి పర్యవేక్షించారు. గురువారం నాడు 600 మంది అభ్యర్థులను పిలిచారు. 411 మంది అభ్యర్థులు బయోమెట్రిక్ కు హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు.అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు.1600 మీటర్ల పరుగు పరీక్షలో 298 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.100 మీటర్ల పరుగు పరీక్షలో 174 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.లాంగ్ జంప్ లో 275 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 13 వ రోజు 280 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ తో పాటు హెూంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# మంత్రి ఫరూక్ ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు..!

**-నారా లోకేష్ కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారు.**

**-నారా లోకేష్ యువగళం తో ప్రజల్లో విశ్వాసాన్ని నింపారు.**

**-గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన విద్యా వ్యవస్థను నారా లోకేష్ గాడిలో పెడుతున్నారు.**

**-నారా లోకేష్ జన్మదినాన్ని పండగల చేసుకున్నాం.**

**-ఏపీ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**






నంద్యాల పట్టణంలో పలు వార్డులలో నిర్వహించిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బాణాసంచా పేల్చి కేక్ కటింగ్, రక్తదాన శిబిరం నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నారా లోకేష్ కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారని, ఎన్టీఆర్ మనవడిగా చంద్రబాబు తనయుడిగా మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రతో ప్రజల్లో విశ్వాసాన్ని నింపారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన విద్యావ్యవస్థను నారా లోకేష్ గాడిలో పెడుతున్నారని. చరిత్రలో ఎన్నడు లేని విధంగా లక్షల కోట్లు పెట్టుబడులు రాష్ట్రానికి తేవటంలో నారా లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని, వారసత్వం పేరుతో వ్యవస్థలను తప్పుదోవ పట్టించకుండా ఒక సిస్టంతో ముందుకు వెళుతున్న నాయకుడు నారా లోకేష్ అన్నారు. నారా లోకేష్ ను చంద్రబాబు తీర్చిదిద్దుతున్నారని నారా లోకేష్ రాష్ట్రానికి అమూల్యమైన నాయకుడిలా మారబోతున్నారని. నాయకుడిగా మారాలంటే ప్రజల గుండెచప్పుడు వినాలి యువగళం తో వేల కిలోమీటర్లు తిరిగి ప్రజల కష్టాలు తెలుసుకున్నారని. ఒక అనుభవమైన లెజెండ్ లీడర్ నాయకత్వంలో నారా లోకేష్ పని చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ గారికి నంద్యాల ప్రజలందరి తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్టు మంత్రి ఫరూక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , కౌన్సిలర్లు , మాజీ కౌన్సిలర్లు , టిడిపి వార్డు ఇన్చార్జిలు , వార్డు ప్రెసిడెంట్లు , నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# 19 వ వార్డు టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 23: నంద్యాల పట్టణంలోని 19 వ వార్డు పోన్నాపురం కాలనీలో ఇంచార్జ్ షేక్ మున్నా ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను తీర్చడానికి కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు సమస్య వస్తే ఇంచార్జ్ షేక్ మున్నాకు తెలియజేస్తే వారు మాకు తెలియజేస్తారని మంత్రి ఫరూక్ అన్నారు. అలాగే పోన్నాపురం కాలనీ అభివృద్ధిపై దృష్టి పెడతామని గతంలో ఇక్కడ ఇళ్లను నిర్మించి ప్రజలకు ఇచ్చిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని దీని అసలు పేరు బసవతారక్ నగర్ అని తెలిపారు. కచ్చితంగా అన్ని విధాలుగా ఇంచార్జ్ షేక్ మున్నాకు నా సహాయ సహకారాలు ఉంటాయని 19వ వార్డు ను నందనవనంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 19వ వార్డు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# బాలోత్సవం లో ప్రత్యేక ప్రతిభ కనపరిచిన బాల అకాడమీ విద్యార్థులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జనవరి 23:
నంద్యాల పట్టణం లోని నంది విజ్ఞాన కేంద్రం ఆధ్యర్యంలో నంది బాలోత్సవం ద్వితియ పిల్లల పండుగలు జనవరి 23వ తేదిన మున్సిపల్ టౌన్ హాల్ లో జరిగినవి. ఈ కార్యక్రమంలో శాస్త్రీయ నృత్యం విభాగములో మా బాల అకాడమీ పాఠశాల విద్యార్ధిని జి.హంసిణి ప్రోత్సహకపు పతాకాన్ని సాధించినది. ఈ కార్యక్రమంలోని వివిధ అంశాలలో (విభాగాలలో) పాల్గొన్న పాఠశాల విద్యార్థులందరికి సర్టిఫికేట్ లను అందజేయడం జరిగినది. ఈ సందర్భముగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత తమ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.

# కేరింతలు, ఉత్సాహంతో..

## విజయవంతంగా ముగిసిన నంది బాలోత్సవాలు..!

**-పలు సాంస్కృతిక నృత్య కార్యక్రమాల్లో పాల్గొన్న 5 వేల మంది విద్యార్థులు.**

**-విద్యార్థులకు మార్గదర్శకం నంది బాలో త్సవాలు. -డీఈఓ పి. జనార్దన్ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 23:
నంద్యాల జిల్లా కేంద్రంలో నంది బాలోత్సవాలు ఉత్సాహభరితాంగా.. కేరింతలు కేకల మధ్య ఉల్లాసంగా జరిగాయి. రెండు రోజులపాటు నిర్వహించిన నంది బాలోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వివిధ పాఠశాలలకు చెందిన 5వేల మంది విద్యార్థులు రెండు రోజులపాటు పలు రకాల ప్రదర్శనలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.రెండవ రోజు జరిగిన నంది బాలోత్సవాలలో ఫ్యాన్సీ డ్రెస్, క్లాసికల్ డాన్స్ జానపద నృత్యము, దేశభక్తి గీతాలు, జానపద గీతాలు, కోలాటం, మట్టితో బొమ్మలు తయారీ, స్పెల్బీ, మ్యాప్, క్విజ్, మెమోరి టెస్ట్,తెలుగు, ఇంగ్లీష్ లో ఉపన్యాసం, పద్యం, పద్యభావం,తదితర కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభకను కనపరిచారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థులకు డిఇఓపి జనార్దన్ రెడ్డి ఇండస్ ఆసుపత్రి ప్రముఖ వైద్యులు కార్డియాలజిస్ట్ డాక్టర్ క్రాంతి చైతన్య పలువురు చేతులమీదుగా మెమొంటోలు ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి పి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా నంది బాలోత్సవాలు ఉండబోతున్నాయని పేర్కొన్నారు నంద్యాల జిల్లాలో కనివిని ఎరగని రీతిలో నంది బాల ఉత్సవాలు రెండు రోజులపాటు జరిగాయని ఈ బాలసవాల్లో ఎంతోమంది విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమన్నారు జిల్లాకే గర్వకారణంగా ఉందని బయట ఉన్న విద్యార్థుల కూడా ఈ కార్యక్రమం ద్వారా ఉత్తేరణ చెంది భవిష్యత్తులో ఎక్కువమంది విద్యార్థులు పాల్గొనడానికి ఉపయోగపడుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో తాను కూడా భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు
బాలోత్సవాల వద్ద వచ్చిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నంది బలోత్సవాల నిర్వాహకులు శంకరయ్య,మౌలాలి,భాస్కర్ రావు,లక్ష్మణ్, ప్రసాద్ గోపాల్, ఎం ఆర్ నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్ర బోస్ 129వ జయంతి వేడుకలు.

**స్వాతంత్ర్య సమర యోధులు, ఉద్యమ కెరటం "నేతాజీ సుభాష్ చంద్రబోస్" గారి 129వ జయంతి సందర్భంగా..**
**ఆ మహనీయుని స్మృతికి నివాళులు.**
**ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ( AIFB ) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామినేని రాజునాయుడు.**
**రావూస్ జూనియర్ కాలేజీలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలు.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 23: నేతాజీ సుభాష్ చంద్ర బోస్ 129వ జయంతి వేడుకలు నంద్యాలలోని రావూస్ జూనియర్ కాలేజీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామినేని రాజునాయుడు అధ్యక్షత వహించగా, ఎన్.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగసారి సుంకన్న, ఏపీ స్టూడెంట్స్ జేఏసీ అధ్యక్షులు పాపసాని వేణురెడ్డి, రావూస్ కళాశాల ఇంచార్జ్ రమణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతలురామినేని రాజునాయుడు, వేణురెడ్డి, నాగసారి సుంకన్నలు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఈరోజు ఆ మహనీయుడికి వినయపూర్వకమైన నివాళులు అర్పిస్తున్నామన్నారు. భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో మేరునగధీరుడిగా బాసిల్లారు నేతాజీ, తన అసమాన త్యాగాలతో ఆయన భావితరాలకు ఎల్లప్పటికీ ప్రేరణగా నిలుస్తారన్నారు. ఈ మహానుభావుడు లేకుంటే ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చేది కాదనీ, భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేసి, మరో ఛత్రపతిగా పేరొందిన నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి నేడన్నారు. ప్రతి యువత నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకై, సమసమాజం కోసం పాటుపడాలని వారు పిలుపునిచ్చారు.

## పోక్సో కేసులో ముద్దాయికి 20 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 10 వేలు జరిమాన.

**-కర్నూలు జిల్లా స్పెషల్ పోక్సో కోర్టు తీర్పు వెలువరింపు.**

**-గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ బలోపేతం .**




ఆంధ్ర ప్రగతి కర్నూలు క్రైమ్ జనవరి 23: కర్నూలు జిల్లా ఎస్పీ జి. బింధు మాధవ్ ఐపియస్ పర్యవేక్షణలో కర్నూలు పోలీసులు ముద్దాయిలకు కఠిన శిక్షల కై గట్టి చర్యలు చేపట్టారు. కర్నూలు జిల్లా, గోనెగండ్ల మండలం, గంజ హల్లి గ్రామంకు చెందిన దర్గా షేక్షావలి ( 30 సం.రాలు) జెసిబి కి డ్రైవర్ గా పని చేస్తున్నాడు. కర్నూలు, మహావీర్ నగర్ లో ఓ మైనర్ బాలిక పట్ల అఘాయిత్యం కు పాల్పడ్డాడు. సదరు కర్నూలు, మహావీర్ నగర్ కు చెందిన మైనర్ బాలిక తల్లి జి. శాంత ఫిర్యాదు మేరకు 2021 ఆగష్టు 12 వ తేదీన కర్నూలు మహిళా పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 74 / 2021 యు/ఏస్ 376 (2) ఎన్ 376(3) 506 ఐపిసి మరియు సెక్షన్ 6 %శీట% పోక్సో యాక్ట్ 2012 నమోదు చేశారు. అప్పటి మహిళా పియస్ డిఎస్పీ వెంకటరామయ్య దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు.

## స్వాతంత్ర్య సమరయోధులు నేతాజి సుభాష్ చంద్రబోస్ సేవలు చిరస్మరణీయం

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి. -డోన్ సిద్ధార్థ స్కూల్ హెచ్ ఎం బి. రామకృష్ణ.**





ఆంధ్ర ప్రగతి డోన్ జనవరి 23: జనవరి 23 న స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా
డోన్ పట్టణంలోని సిద్ధార్థ స్కూల్ నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో స్కూల్ హెచ్ ఎం బి. రామకృష్ణ అధ్యక్షతన శ్రీ నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళ్ళు అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ హెచ్ఎం బి. రామకృష్ణ, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ బ్రిటీష్ కబంధ హస్తాల నుంచి మాతృభూమిని విముక్తం చేసే దిశగా భారత స్వరాజ్య సంగ్రామంలో నేతాజీ పోషించిన పాత్రకు యావత్ మన భారత జాతి వారికి రుణపడి ఉందని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి అన్నారు. మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.
భారతమాత కన్నవీరులలో నేతాజీ గారు ఒకరు. ఈయన జన్మదినాన్ని "దేశ్ ప్రేమ్ దివస్ "గా జరుపుకుంటాము. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జనవరి 23, 1897 జన్మించారు. గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు. మన భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో సుభాష్ చంద్ర బోస్ స్థానము మరువ లేనిది. ఒకవైపు అహింసావాదంతోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తుంటే బోస్ మాత్రం ఆయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి అది ఆచరణలో పెట్టిన మహనీయుడు. బ్రిటిష్ వారి మీద పోరాడినందుకు చాలా సార్లు ఆంగ్లేయులచే కారాగారంలో నిర్బంధించబడ్డాడు. బర్మాలో భారత జాతీయ సైన్యం పాల్గొన్న ర్యాలీలో ఆయన చేసిన వ్యాఖ్యలు చాలా ఉత్తేజ పూరితమైనవి. వీటిలో చాలా ప్రసిద్ధి గాంచింది. "మీ రక్తాన్ని ధారపోయండి.. మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను". ఈ ర్యాలీలో భారత ప్రజలను బ్రిటిష్ ప్రభుత్వ వ్యతిరేక పోరాటంలో తమతో పాటు చేరమని పిలుపునిచ్చాడు. హిందీలో సాగిన ఈ ప్రసంగం ఆద్యంతం ఉత్తేజ భరితంగా సాగింది. మన భారత ప్రజల్లో ధైర్యాన్ని నింపిన స్వాతంత్ర్య పోరాట యోధులు మన బోస్. అట్టి ముద్దుబిడ్డ మన దేశంలో జన్మించడం మన భారతీయుల అదృష్టం. 18 ఆగస్టు, 1945 లో తాను ప్రయాణిస్తున్న విమానంతో సహ అదృశ్యం అయ్యారు. మన మందరం స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడలలో నడుద్దామని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి డోన్ సిద్ధార్థ స్కూల్ హెచ్ ఎం బి. రామకృష్ణ కోరారు.

## బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా నేతాజీ జయంతి




ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జనవరి 23: నంద్యాల పట్టణం లోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో జనవరి 23వ తేదీన అనగా గురువారము నేతాజీ జయంతిని ఘనంగా జరుపుకోవడము జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత ముఖ్య అతిధులుగా వచ్చి మాట్లాడుతూ ప్రముఖ భారతీ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జరుపుకునే జాతీయ కార్యక్రమం. ఇది ఏటా జనవరి 23న జరుపుకుంటారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ కీలక పాత్ర పోషించారు. అతను ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఆజాద్ హింద్ ఫౌజ్) అధిపతి. ఈయన 1879 లో జనవరి 23న ఒడిశాలోని కటక్ లో జానకీనాద్, ప్రభావతీ బోస్ లకు నేతాజీగా గుర్తింపు పొందిన సుభాష్ చంద్రబోస్ జన్మించారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## లారీ క్లీనర్ మృతికి సంతాపం తెలిపిన యూనియన్ నాయకులు.



ఆంధ్ర ప్రగతి డోన్ జనవరి 23: మండల పరిధిలోని చింతలపేట గ్రామానికి చెందిన లారీ క్లీనర్ తెలుగు శ్రీను (49) అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతికి డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.శివరాం సంతాపం వ్యక్తం చేశారు. గురువారం చింతలపేట గ్రామంలోని మృతుని స్వగృహంలో ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతునికి భార్య, ఇరువురు కుమారులు సంతానం. అనంతరం శివరాం మాట్లాడుతూ మృతుడు చిగురమాన్ పేటకు చెందిన మౌల లారీకి క్లీనర్ గా డ్యూటీకి పోయిన క్రమంలో బుధవారం కర్ణాటక రాష్ట్రం బంగారు పేటలో అన్లోడు కోసం ఆగిన సందర్భంగా ఉన్నట్టుండి తీవ్ర అస్వస్థతకు గురై రక్తపు వాంతులు చేసుకొని మృతి చెందినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ కమిటీ సభ్యుడు చింతలపేటకు చెందిన సి.గోపాల్,గోపాల్ రెడ్డి,తిరుపాలు,దస్తగిరి,వెంకటేశు,బాలకృష్ణ,రామదాసు,రామయ్య,అంజి తదితర లారీ డ్రైవర్లు,ఆటో డ్రైవర్లు అంత్యక్రియలలో పాల్గొని నివాళులు అర్పించారు.

## సబ్ రిజిస్ట్రార్ నాయబ్ అబ్దుల్ సత్తార్ కు న్యాయం చేయాలి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జనవరి 23: నంద్యాలలోని, సలీంనగర్లో ఆల్మేవా కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ పాషా, గౌరవ అధ్యక్షులు ఎస్ ఎమ్ డి అబులైస్ ల అధ్యక్షతన జరిగిన,జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ..దౌలా అనబడే వ్యక్తి తమకు కోర్టు రెండుసార్లు ఇచ్చిన 20 రోజుల తాత్కాలిక స్టేను చూపుతూ రాష్ట్ర రిజిస్ట్రార్ కార్యాలయపు ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించి, నంద్యాల సబ్ రిజిస్ట్రార్ నాయబ్ అబ్దుల్ సత్తార్ ని సస్పెండ్ అవ్వడానికి కారణమయ్యాడు. 2015లోనే ఈ కేసును గెలిచిన అతని తమ్ముళ్లు సామాజిక మాధ్యమాల మరియు ప్రెస్ ద్వారా నిజా నిజాలను వెల్లడించారు. కావున ఉన్నతాధికారులు ఈ సంఘటనలోని పూర్వపరాలను సరైన విచారణ జరిపి నంద్యాల సబ్ రిజిస్ట్రార్ నాయబ్ అబ్దుల్ సత్తార్ ని నంద్యాల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కు రిఇన్స్టేట్ చేయాలని, ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, ఏపి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్లు సయ్యద్ నబి రసూల్, మొహమ్మద్ రఫీ,మోమిన్ సైఫుల్ల, సయ్యద్ అమీరుద్దీన్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ ముహమ్మద్ ఫరూక్, డిస్ట్రిక్ట్ బాడీ మెంబెర్స్ సయ్యద్ అబ్దుల్ మునీర్, ముహమ్మద్ ఖాసిం, ముహమ్మద్ గౌస్, జి. కలీంముల్ల, సిర్వెళ్ళ మండల ట్రెజరర్ డి.ఎస్ నూరుల్ల మొదలగువారు పాల్గొన్నారు.

# నంద్యాలలో డీజిల్ దొంగల హల్ చల్..!

**-మూడు లారీల్లో డీజిల్ చోరీ.. - మరో లారీలో బ్యాటరీ మాయం.**
**-పోలీసులకు ఫిర్యాదు చేయనున్న బాధితులు.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 23: నంద్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలు హల్ చల్ చేశారు. మూడు లారీల్లో డీజిల్, మరో లారీకి చెందిన బ్యాటరీని దొంగలు ఎత్తుకెళ్లారు. బాధితుల కథనం మేరకు నంద్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యలూరు మెట్ట సమీపంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. అయ్యలూరు మెట్ట సమీపంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇసుక డంప్ యార్డు నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఇతర ప్రాంతాలను ఇసుకను తీసుకువచ్చిన ఇసుక లారీలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇక్కడే ఇసుకను అన్ లోడ్ చేస్తారు. అన్ లోడ్ తరువాత కొన్ని లారీలు, అందులో పనిచేసే సిబ్బంది ఇక్కడ రాత్రి బస చేసి, ఉదయాన్నే వెళ్లిపోతుంటారు. కానీ, గురువారం తెల్లవారు జామున కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ప్రభుత్వ ఇసుక డంప్ యార్డులోకి ప్రవేశించి మూడులారిలో ఉన్న వందలాది లీటర్ల డీజిల్ దొంగలించారు. ఎప్పటిలాగే ఉదయానే తమ లారీల వద్దకు వెళ్ళిన లారీ డ్రైవర్లకు డీజిల్ ట్యాంక్ మూతలు తీసి ఉండటం కనిపించింది. మరో లారీలో బ్యాటరీని దొంగలు తీసుకున్నట్టు గుర్తించారు. ఎన్నడు లేనివిధంగా ప్రభుత్వ ఇసుక డంప్ యార్డులోకి దొంగలు చొరబడి హల్ చల్ చెయ్యడంతో లారీల యజమానులు, డంప్ నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డీజిల్ చోరీ ఘటన పై బాధిత లారీ డ్రైవర్లు నంద్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చెయ్యనున్నారు. డీజిల్ దొంగలు ఎవరు.. ఎక్కడి నుంచి వచ్చారు అన్న విషయమై నంద్యాల రూరల్ పోలీసులు స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నారు.

## ఛత్తీస్ ఘడ్ లో సైన్యాన్ని ఉపసంహరించాలి



కర్నూలు జనవరి 23 ఆంధ్ర ప్రగతి : ఒడిషా గరియాబంద్ లో మావోయిస్టుల ఎన్ కౌంటర్ లను నిరసిస్తూ ప్రజాస్వామ్య సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కర్నూలులోని POW కార్యాలయం లో ప్రెస్ మీట్ జరిగింది. వేదిక కన్వీనర్ రామకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ విలేఖరుల సమావేశంలో వేదిక కార్యవర్గ సభ్యుల తో పాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ చేతులలో కీలుబొమ్మగా మారిపోయిందనీ, ఈ దేశ సంపదలను కార్పోరేట్ కంపెనీలకు అప్ప చెప్పడానికి, అటవీ ప్రాంతం నుండి ఆదివాసీలను ఏరి వేస్తున్నారని విమర్శించారు. భారత సైన్యం సొంతప్రజల పైనే బాంబులతో, అత్యాధునిక ఆయుధాలతో యుద్ధం చేస్తూ వుందని, మావోయిస్టుల, ఆదివాసీల ఏరివేత కొరకు ' ఆపరేషన్ కగార్ ' పేరిట యుద్ధం చేయడం రాజ్యాంగ విరుద్ధమని, దుర్మార్గమని, తక్షణమే సైన్యాన్ని ఉపసంహరించాలనీ పిలుపునిచ్చారు. కార్పొరేట్ల దోపిడీ నుండి ప్రజల దృష్టిని మరలించడానికి, మతాన్ని వాడుకుంటున్నారని, దీనికి వ్యతిరేకంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈనాటి విలేఖరుల సమావేశంలో పౌరహక్కుల సంఘం నాయకులు అల్లాబకాష్, రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న, ప్రజా అభ్యుదయ సంస్థ నాయకులు శ్రీనివాస రావు, రాయలసీమ విద్యా వంతుల కో కన్వీనర్ విజయ భాస్కర రెడ్డి, జన విజ్ఞాన వేదిక బాధ్యులు శేఖర్, DTF రత్నం ఏసేపు, కుల నిర్మూలనా పోరాట సమితి నాయకులు సుబ్బారాయుడు రత్నం ఏసేపు, %ఇఖీ% తదితరులు పాల్గొన్నారు..

# ఎన్టీఆర్‌కు భారతరత్న కోసం ప్రయత్నం

# టిడిపి ప్రయత్నాలు ఫలించేనా ?

అమరావతి,జనవరి 23 ఆంధ్ర ప్రగతి :

ఎన్టీఆర్‌కు భారతరత్ కోసం ఇప్పుడుమరోమారు టిడిపి గట్టిగా పట్టబట్టే అవకాశం ఉంది. ఎందరికో భారతరత్న వస్తున్నా..ఎన్టీఆర్‌కు దక్కడం లేదు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావుకు భారతరత్న ఇవ్వాలని టీడీపీ బలంగా కోరుతోంది. ఎన్టీఆర్‌కు భారతరత్న వస్తుందని ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వంలో టీడీపీ కీలకంగా ఉంది. ఎన్టీఆర్‌కు భారతరత్న సాధించేందుకు టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే దళిత్ ఐకన్, బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీ రామ్‌కు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ కూడా ఎప్పటి నుంచో ఉంది. గతంలో చాలాసార్లు బీఎస్పీ అధినేత్రి, యూపీ మాజీ సీఎం మాయావతి ఈ డిమాండ్‌ను కేంద్రం ముందుంచారు. అలాగే సమాజ్‌వాది పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్, వీర్ సావర్కర్, జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయ్ పూలె, బీహార్ తొలి సీఎం శ్రీకృష్ణ సింగ్, బీపీ మండల్, ఒడిశా మాజీ సీఎం బీజూ పట్నాయక్ తదితరులు కూడా భారతరత్న రేసులో ఉన్నారు. ఈసారి దేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్నను ఎవరికి ప్రకటిస్తారన్న అంశంపై ఆసక్తికర చర్చ మొదలయ్యింది. ఎప్పటిలానే పలువురు రాజకీయ ప్రముఖులకు భారత రత్న ఇవ్వాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. మరికొందరు ప్రముఖుల పేర్లు కూడా భారత రత్న రేసులో ఉన్నట్లు ప్రచారం



జరుగుతోంది. రిపబ్లిక్ డే వేళ త్వరలోనే భారత రత్న పురస్కారాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించే అవకాశముంది. మరి భారతరత్న పురస్కారం రేసులో ఉన్న ప్రముఖులను పరిశీలిస్తే.. భారత రత్న పురస్కార రేసులో ధివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా, ధివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ముందున్నట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. గత ఏడాది అక్టోబర్ మాసంలో రతన్ టాటా కన్నుమూశారు. ముందు నుంచే ఆయనకు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. మరణానంతం ఈ డిమాండ్ మరింత బలపడింది. రతన్ టాటాకు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ మహారాష్ట్ర కేబినెట్ తీర్మానం కూడా చేసింది.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గత ఏడాది డిసెంబరు 26న కన్నుమూశారు. ఆయనకు భారత రత్న ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీతో పాటు కొందరు ఎన్డీయే భాగస్వామ్య పార్టీలు కూడా కోరుతున్నాయి. మన్మోహన్ సింగ్‌కు ఢిల్లీలో స్మృతి స్థల్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనితో పాటు మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇస్తే ఆశ్చర్యపోనక్కర్లేదని ఢిల్లీ వర్గాల సమాచారం. కాంగ్రెస్‌తో సుదీర్ఘ అనుబంధం కలిగిన

మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి 2019లో భారత రత్న ఇచ్చిన మోదీ సర్కారు.. 2024లో మాజీ ప్రధాని పీవీ నరసింహరావుకు ఈ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించడం విశేషం. ఈ సారి మూడు లేదా నాలుగురికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. రిపబ్లిక్ డేకి ముందు లేదా ఆ తర్వాత దీనికి సంబంధించి ప్రకటన వచ్చే అవకాశమున్నట్లు సమాచారం. ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న ఎన్నికల ఉండటంతో.. ఆ తర్వాత భారతరత్న పురస్కారాలను ప్రకటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది.కాగా గత ఏడాది (2024) ఐదుగురు ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకుర్, బీజేపీ అగ్రనేత ఎల్కే అద్వానీ, మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరీ చరణ్ సింగ్ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు భారత రత్న ప్రకటించారు. తొలిసారిగా ఒక సంవత్సరంలో ఎక్కువ మందికి భారతరత్న ప్రకటించడం విశేషం. గతంలో 1999లో నలుగురికి భారత రత్న ప్రదానం చేయడమే ఇప్పటి వరకు గరిష్ఠంగా ఉంది. 1954 నుంచి ఇప్పటి వరకు భారత రత్న పురస్కారం జాబితాలో చోటు దక్కించుకున్న వారి సంఖ్య 53కు చేరింది. ఈ సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉంది.

# మీర్‌పేట హత్య కేసులో విస్తుపోయే విషయాలు

## అక్రమ సంబంధంతోనే భార్యను అడ్డు తొలగించుకునే చర్య

## గురుమూర్తి నుంచి కూపీ లాగుతున్న పోలీసులు





హైదరాబాద్,: మీర్‌పేట సంచలన హత్య కేసులో విస్తుపోయే విషయాలు బయటికొస్తున్నాయి. మరో మహిళతో అక్రమ సంబంధంతోనే భార్యను హత్య చేసి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. సెల్‌ఫోన్ ద్వారా గుట్టును బయటకు తీసే ప్రయత్నంలో పోలీసులు ఉన్నారు. గురుమూర్తి తన భార్యను చంపి.. మృతదేహాన్ని ముక్కలు చేసి ఉడికించి.. ఎముకలను రోట్లో వేసి దంచి పొడిగా చేసిన ఘటన సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. రంగారెడ్డి జిల్లా మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తుండగా విస్మయకర విషయాలు వెలుగులోకి వచ్చినట్టు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా నిందితుడు గురుమూర్తి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని పోలీసులు పరిశీలించారు. అందులో ఓ మహిళకు సంబంధించిన ఫొటోలను గుర్తించారు. ఆ మహిళతో సంబంధం కారణంగానే భార్యను అడ్డు తొలగించుకునేందుకు.. కడతేర్చి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుడు చెప్పిన వివరాలను బట్టి సాంకేతిక ఆధారాలను సేకరిస్తున్నారు. ఈనెల 15న గురుమూర్తి, అతని భార్య వెంకటమాధవి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఓ మహిళకు సంబంధించిన విషయంపైనే వారిద్దరి మధ్య గొడవ జరిగినట్టు తెలుస్తోంది. వెంకటమాధవి తలపై మోది హత్య చేసిన తర్వాత మటన్ నరికే కత్తితో ముక్కలుగా నరికాడు. ఆ తర్వాత శరీర భాగాలను బకెట్‌లో వేసి వాటర్ హీటర్‌తో ఉడికించాడు. అనంతరం వాటిని రోకలితో దంచి మూటకట్టి చెరువులో పడేసినట్టు పోలీసులకు చెప్పాడు. అయితే, జి÷-లలెలగూడ చెరువులో పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభించలేదు. కానీ, నిందితుడు చెప్పిన వివరాల ప్రకారం.. 15వ తేదీ హత్య చేసిన తర్వాత గురుమూర్తి రెండ్రోజుల పాటు మద్యం సేవిస్తూ ఇంట్లోనే ఉన్నట్టు పోలీసులు ఆధారాలు సేకరించారు. వెంకటమాధవి కనిపించడం లేదని ఆమె తల్లిదండ్రులకు 17వ తేదీ రాత్రి చెప్పాడు. దీంతో ఆందోళనకు గురైన ఆమె తల్లిదండ్రులు వెంటనే న్యూ వెంకటేశ్వర కాలనీకి వచ్చి సమీపంలో గాలించారు. చుట్టుపక్కల వారిని ఆరా తీశారు. ఆమె ఆచూకీ లభించకపోవడంతో గురుమూర్తిని తీసుకెళ్లి.. 18వ తేదీ మీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణలో భాగంగా పోలీసులు గురుమూర్తి నివాసానికి వచ్చిన తర్వాత సీసీ టీవీ ఫుటేజీని పరిశీలించగా.. 14వ తేదీన వెంకటమాధవి బయటి నుంచి ఇంట్లోకి వెళ్లిన ఫుటేజీ ఉంది కానీ, ఆ తర్వాత బయటకు వెళ్లినట్టు ఆధారాలు దొరకలేదు. సాంకేతిక ఆధారాలను పరిశీలించిన తర్వాత పోలీసులు గురుమూర్తిపై అనుమానంతో అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించగా... అసలు విషయం వెలుగు చూసింది. వెంకటమాధవి శరీర భాగాలు లభ్యమైతే వారి పిల్లల డీఎన్ఏతో సరిపోల్చి సాంకేతిక ఆధారాలు సేకరించాలని చూస్తున్నారు. కానీ, గురుమూర్తి చెప్పిన ప్రాంతంలో ఇప్పటి వరకు మృతదేహం ఆనవాళ్లు లభ్యం కాకపోవడంతో ఈ కేసుకు సంబంధించి పోలీసులు ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. ఏపీలోని ప్రకాశం జిల్లా రాచర్ల మండలం జేపీ చెరువుకు చెందిన వెంకట మాధవి(35)కి అదే గ్రామానికి చెందిన పుట్ట గురుమూర్తి(39)తో 13 ఏళ్ల కిందట వివాహమైంది. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. గురుమూర్తి ఆర్మీలో పనిచేసి పదవీ విరమణ చేసి ప్రస్తుతం డీఆర్‌డీవోలో కాంట్రాక్టు భద్రతా సిబ్బందిగా పనిచేస్తున్నాడు. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం జిల్లెలగూడ న్యూ వెంకటేశ్వరనగర్ కాలనీలో అద్దె ఇంట్లో నివాసముంటున్నాడు.

# ఇంటికలను దెబ్బతీస్తున్న ప్రభుత్వాలు

## జిఎస్టీ, రిజిస్ట్రేషన్ ఛార్జీల మోతతో కుదేలు - ధరల ప్రభావంతో అమాంతంగా పెరుగుదల

హైదరాబాద్,:ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఊరూవాడా ప్రచారం జోరుగా సాగుతోంది. ఏడాదైనా దీనికి సంబంధించి పక్కా కార్యాచరణ జరగేలదు. గ్రామాల్లోమాత్రం కాంగ్రెస్ నేతలు ఊదరగొడుతున్నారు. పేదలు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఇలా ఎంతమందికి ఇందరమ్మ ఇళ్లు కట్టిస్తారు. మిగతా పేదవారి పరిస్తితి ఏంటన్నది పాలకులు ఆలోచించడం లేదు. ప్రజలపై రకరకాల పన్నులతో పీల్చి పిప్పి చేస్తున్నారు. ఒకప్పుడు మధ్యతరగతి వారు సునాయాసంగా ఓ ఫ్లాట్ కొనుక్కోగలిగేవారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్‌కు ఓ పది నుంచి 12 లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. తెలంగాణలో రుణం తీసుకుంటే..అదనంగా ప్రభుత్వానికి మరో 50వేలు అప్పనంగా చెల్లించాల్సి




వస్తోంది. గత కెసిఆర్ ప్రభుత్వం పెట్టిన భిక్ష ఇది. ఇలాంటి అడ్డగోలు విధానాలను ప్రభుత్వాలు సమీక్షించాలి. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందని అంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధంలోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ద అబద్దం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. రుణాలు పొందేవారిపై వడ్డీల భారం పెరుగుతోంది. జిఎస్టీ వల్ల మరింత భారం పడుతోంది. దీనికితోడు ఇల్లు కొనాలనుకుంటున్న వారిపై రాష్ట్రంలో కూడా పన్నులు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పడుతున్నాయి. వీటికి తోడు స్టీలు, సిమెంట్, లేబర్ ఛార్జీలు, ఇతరత్రా మెటీరియల్ ఛార్జీలు విపరీతంగా పెరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఇవన్నీ సమీక్షించాలి. అప్పుడే మధ్యతరగతి వారు సొంతంగా ఇల్లు కొనుక్కోగలరు.

# మహాద్భుతంగా సాగుతున్న కుంభమేళ

## అమృతత్వాన్ని సంతరించుకున్న జీవనదులు - రాత్రివేళల్లో కళ్లు మిరుమిట్లు గొలిపేలా కుంభప్రాంతం - పుణ్యతిథుల్లో హాజరుకానున్న రాష్ట్రపతి, ప్రధాని తదితరులు

ప్రయాగరాజ్,జనవరి 23 ఆంధ్ర ప్రగతి : దేశంలోని పలు ప్రాంతాల్లో ప్రవహిస్తున్న ఆయా నదుల్లోని నీళ్లు కొన్ని సమయాల్లో అమృత తత్వాన్ని సంతరించు కుంటాయి. ఈ సమయాన్నే కుంభమేళా సమయంగా భావిస్తారు. ఈ నదుల్లో స్నానం చేస్తే పుణ్యం లభిస్తుందని పురణాలు చెబుతున్నాయి. మన పూర్వీకులు కూడా ఇదే చెప్పేవారు. అందుకే నదుల్లో ఆయా సమయాల్లో పుణ్యస్నానాలు చేస్తుంటారు. ఇప్పుడు కుంభమేళాలో కూడా నదీస్నానం చేసేందుకు కోట్లాది భక్తులు బారులు తీరుతున్నారు. మహా కుంభమేళాకు సంబంధించిన రాత్రిపూట దృశ్యాలు అద్భుతంగా సాక్షాత్కరిస్తున్నాయి. రాత్రివేళల్లో మహాకుంభ మేళా దీపకాంతులతో అందంగా ముస్తాభైన నవ వధువులా కనిపిస్తోంది. మహా కుంభమేళా..ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక..ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో వేదికగా జరుగుతోంది. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు కోట్లాది మంది తరలివస్తున్నారు. జనవరి 13 ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకూ దాదాపు నలభై అయిదు రోజులపాటు జరుగుతుంది. గంగమ్మతల్లిని మనసారా పూజించడం ఈ వేడుక అసలైన పరమార్థంగా పండితులు చెబుతుంటారు. క్షీరసాగర మథనం సమయంలో ఆ సాగరంలోంచి అమృతభాండం ఉద్భవించింది. ఆ పాత్రకోసం దేవతలు- రాక్షసులు పోరాటం సాగిస్తున్నప్పుడు అందులోంచి నాలుగు అమృతపు చుక్కలు భూలోకంలోని నాలుగు నదుల్లో పడ్డాయట. దాంతో ఆ నాలుగు నదులూ అత్యంత పవిత్రతను సంతరించుకున్నాయని పురాణాలు చెబుతున్నాయి. హరిద్వార్‌లోని గంగ, ఉజ్జయినిలోని శిప్రా, నాసిక్‌లోని గోదావరి, ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణీ సంగమంలో అమృత చుక్కలు పడ్డాయని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతారు. ఈ కారణంగా ఆయా నదుల్లోని నీళ్లు కొన్ని సమయాల్లో అమృత తత్వాన్ని సంతరించుకున్నాయని చెబుతుంటారు. ఈ సమయాన్నే కుంభమేళా సమయంగా భావిస్తారు. అందుకే అప్పుడు ఈ నదుల్లో స్నానం చేసేందుకు కోట్లాది భక్తులు బారులు తీరుతుంటారు. ఆ ప్రత్యేక సమయాన్ని బృహస్పతీ సూర్యచంద్రుల కదలికల్ని బట్టి నిర్ణయిస్తారు. వీటి ఆధారంగానే కుంభమేళాను రెండు రకాలుగా జరుపుతారు. అవే అర్ధ కుంభమేళా, మహాకుంభమేళా. అర్ధ కుంభమేళాని ఆరేళ్లకోసారి చేస్తారు. మహా కుంభమేళా పన్నెండేళ్లకోసారి వస్తుంది. ఈ పన్నెండేళ్లకోసారి వచ్చే మహా కుంభమేళాను మాత్రం దేవతల గురువైన బృహస్పతి కదలికల్ని బట్టి నిర్ణయిస్తారు. బృహస్పతి తన రాశి చక్రాన్ని పూర్తి చేయడానికి 12 సంవత్సరాలు పడుతుంది. గనుక ఆ సమయాన్ని ఆధారంగా చేసుకునే తేదీలను ప్రకటిస్తారు. ఇప్పుడు జరుగుతోంది మహా కుంభమేళానే. మహా కుంభమేళాలో పాల్గొనేందుకు దేశం నుండి మాత్రమే



కాకుండా విదేశాల నుండి కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. ఈ క్రమంలోనే మహా కుంభమేళాకు సంబంధించిన రాత్రిపూట దృశ్యాలు ఇంటర్‌నెట్‌లో వైరల్ అవుతున్నాయి. రాత్రివేళ మహాకుంభం మేళా ఏర్పాట్లు చూసేందుకు తరలివస్తున్నారు. ఃూత్రిపూట ఆకాశం నుండి తీసిన మహా కుంభమేళ ఫోటోలు నిజంగా హృదయాన్ని హత్తుకునేలా ఉన్నాయి. ఆ దృశ్యం ఎంత అందంగా, మనోహరంగా ఉందో మాటల్లో చెప్పలేం. కళ్లతో చూడాల్సిందే..మహాకుంభమేళా ఏర్పాట్లు పగటిపూట మాత్రమే కాదు.. రాత్రిపూట కూడా ప్రజల్లో ప్రత్యేక ఆకర్షణగా మిగిలిపోతుందనే చెప్పాలి. 'హర్ హర్ గంగే' అనే నామం జపిస్తూ ప్రజలు తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఇకపోతే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు ప్రముఖులు ప్రయాగ్‌రాజ్‌కు రానున్నారని, దీనితో పాటు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కూడా ఇక్కడే జరగనుందని యూపీ సీఎం యోగి వివరాలు వెల్లడించారు. అలాగే, జనవరి 26 గణతంత్ర దినోత్సవం, మౌని అమావాస్య, వసంత పంచమి సందర్భంగా ..ప్రముఖుల రాక పెరుగనుంది. ఈ మేరకు ఫిబ్రవరి 5న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహాకుంభమేళాని సందర్శించే అవకాశం ఉందని సమాచారం. జనవరి 27న జరిగే మహా కుంభమేళలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరుకానున్నట్లు తెలిసింది. ఫిబ్రవరి 10న రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ప్రయాగ్‌రాజ్‌ని సందర్శిస్తారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా నగరంలో నిర్వహించే పలు ప్రధాన కార్యక్రమాలకు హాజరు కానున్నట్లు తెలిసింది. ఫిబ్రవరి 1న జరిగే కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ కూడా పాల్గొంటారని భావిస్తున్నారు. జనవరి 27న హోంమంత్రి అమిత్ షా తన షెడ్యూల్ ప్రకారం మహాకుంభ్‌లో పాల్గొంటారు. ఆయన సంగమంలో పవిత్ర స్నానం చేయనున్నారు. గంగపూజ నిర్వహించి అధికారులతో సమావేశం కానున్నారని తెలిసింది. ప్రధాని పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం, మౌని అమావాస్య, వసంత పంచమి సందర్భంగా మహాకుంభమేళాకు జనం మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రయాగ్ రాజ్ ప్రాంతంలో జనసమూహ నిర్వహణ, కమ్యూనికేషన్ వ్యవస్థను మరింత మెరుగుపరచడపై సీఎం అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఈ సమయంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచిస్తూ అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు.

# రెండు రాష్ట్రాల మధ్య మళ్లీ జగడం



**ఢిల్లీ:** తెలుగు రాష్ట్రాల మధ్య నదీజలాల పంపిణీపై వివాదాలు తలెత్తుతూనే ఉన్నాయి. ప్రధానంగా కృష్ణా నది జలాల వాటాపై ఇబ్బందులు ఎక్కువగానే ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కేంద్రం పెద్దన్న పాత్రను పోషిస్తోంది. అయితే జల జగడంపై మరోసారి సుప్రీంకోర్టు తలుపును ఏపీ ప్రభుత్వం తట్టింది. కృష్ణా ట్రిబ్యునల్‌పై సుప్రీంకోర్టులో ఫిబ్రవరి 13న విచారణ జరగనుంది. కృష్ణా ట్రైబ్యునల్ నీటి పంపకాల వ్యవహారంపై సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం మెన్షన్ చేసింది. ట్రైబ్యునల్ ముందు దాఖలైన రెండు రిఫరెన్స్‌ల విచారణ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఏపీ ప్రభుత్వం ఆశ్రయించింది. 2023 అక్టోబర్ 23వ తేదీన విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌పై బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది.

విభజన చట్టం ప్రకారం నీటి వాటాల పంపకంపై రెండు రిఫరెన్స్‌లను ట్రైబ్యునల్‌లో రెండు తెలుగు రాష్ట్రాలు దాఖలు చేశాయి. మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి పంపకాలు చేస్తూ... ఇప్పటికే బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పు వెలువరించింది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత తలెత్తిన కృష్ణా నదీ నీటి పంపకాలపై ట్రైబ్యునల్‌ను తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. కృష్ణానది తమ భూభాగంలోనే ఎక్కువ ప్రవహిస్తుంది కాబట్టి... రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తమకు 70 శాతం నీటి వాటా ఉండాలని... లేనిపక్షంలో రెండు రాష్ట్రాలకు 50 శాతం చొప్పున నీటిని పంపిణీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ వ్యవహారంపై ట్రైబ్యునల్ తేల్చక ముందే... 2023 అక్టోబర్ 10న కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణ మధ్యనే నీటి పంపకాలను తేల్చాలని, దానిపైనే విచారణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ... సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం పిటిషన్‌ను దాఖలు చేసింది. తమ ముందు ఉన్న రెండు రిఫరెన్స్‌లలో... 2023లో కేంద్రం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ రిఫరెన్స్ పైనే ముందుగా విచారణ చేపడుతామని ఈనెల 16న కృష్ణా ట్రైబ్యునల్ తేల్చి చెప్పింది. ట్రైబ్యునల్ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం ప్రస్తావించింది. ఫిబ్రవరి 19న ట్రైబ్యునల్ రెండు రిఫరెన్స్‌లనే విచారణకు తీసుకుంటామని చెప్పిన విషయాన్నిసుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లింది. తమ పిటిషన్‌పై త్వరగా విచారణ చేపట్టాలని ఏపీ న్యాయవాదులు కోరారు. ఏపీ ప్రభుత్వం ప్రస్తావనను పరిగణనలోకి జస్టిస్ సూర్యకాంత్ , జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌ల ధర్మాసనం తీసుకుంది. ఫిబ్రవరి 13న మధ్యాహ్నం 2గంటలకు తదుపరి విచారణను చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది

# రాజీ లేని నేతాజీ

**న్యూఢిల్లీ :** తాజీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్ నిర్వహిస్తున్నారు. సుభాస్ చంద్రబోస్ జయంతి సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఆయనకు నివాళులర్పించారు. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ప్రజలు ఐక్యంగా ఉండాలని పిలుపు నిచ్చారు. దేశాన్ని బలహీనపరిచేందుకు, ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని సూచించారు. సుభాష్ చంద్రబోస్ జయంతిని దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్‌గా కూడా పిలుస్తారు. భారతదేశ స్వాతంత్ర్యా నికి ముఖ్యమైన కృషి చేసిన సుభాష్ చంద్రబోస్ జీవితం, వారసత్వం వేడుకగా దీనిని జరుపు కుంటారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా, దేశం మొత్తం ఆయనను గౌరవప్రదంగా స్మరించుకుంటుంది. నేతాజీకి గౌరవపూ ర్వకంగా నివాళులర్పిస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. నేతాజీని స్మరించుకుంటూ ప్రధాన మంత్రి, "ఆయన ఎప్పుడూ సుఖవంతమైన జీవితంలో చిక్కుకోలేదు. అదేవిధంగా, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి మనమందరం మన సౌకర్యాల నుండి బయటపడాలి. ప్రపంచ స్థాయిలో మనల్ని మనం అత్యుత్తమంగా తీర్చిదిద్దు కోవాలి. దేశప్రజలు శ్రేష్ఠతను ఎన్నుకోవాలి. పాండిత్యంపై దృష్టి పెట్టాలి. దేశంలోని స్వరాజ్య సాధన కోసం బోస్ పూర్తిగా దృష్టి కేంద్రీకరించారని, ఇందుకోసం వివిధ వర్గాల ప్రజలు ఆయనతో ఐక్యమయ్యారని చెప్పారు. ఇప్పుడు మనం అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ఐక్యంగా ఉండాలని ప్రధాని మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. భారతదేశ ఐక్యత కోసం ప్రజలు బోస్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని నరేంద్ర మోదీ అన్నారు. దేశాన్ని నిర్వీర్యం చేసి ఐక్యతను విచ్ఛిన్నం



చేయాలనుకునే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిం చారు. తొలిసారిగా త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించిన నేల అండమాన్. ఇక్కడే తొలిసారి నేతాజీ త్రివర్ణ పతాకం ఎగరేశారని తెలిపారు ప్రధాని మోదీ. ఇవాళ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా..పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా అండమాన్ దీవులకు బోస్ పేరు పెట్టడం, ఇండియా గేట్ వద్ద ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, ఆయన జయంతిని 'పరాక్రమ్ దివస్'గా జరుపుకోవడం తదితర కార్యక్రమాలను ఆయన ప్రభుత్వ హయాంలో ప్రధాని ప్రస్తావించారు. భారతదేశ వారసత్వం గురించి బోస్ గర్వపడుతున్నారని ఆయన అన్నారు.నేతాజీ జయంతి సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో వివిధ పాఠశాలలకు చెంది విద్యార్థులతో ప్రధాని మోదీ ముచ్చటించారు. నేతాజీ గొప్పతనం గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ నేతాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఓల్డ్ పార్లమెంట్ హౌస్ సెంట్రల్ హాల్‌లో వివిధ పాఠశాల విద్యార్థులతో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమై దేశ భవిష్యత్తు గురించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రధాని మోదీ విద్యార్థులతో సమావేశమైన 3.27 నిమిషాల వీడియోను కూడా పంచుకున్నారు.ఈ సందర్భంగా, 2047 నాటికి మీ లక్ష్యం ఏమిటని ప్రధాని మోదీ విద్యార్థులను అడిగారు. దానిపై పిల్లలు దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని చెప్పారు. 2047 నాటికి మా తరం పూర్తిగా సిద్ధమవుతుందని పిల్లలు చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తవుతా యన్నారు. అక్కడికి వచ్చిన విద్యార్థినులతో సంభాషిస్తున్న సందర్భంగా ప్రధాని మోదీ ఉదయం వారు ఇంటి నుంచి ఎన్ని గంటలకు బయలుదేరి ఇక్కడికి వచ్చారని అడిగారు. లంచ్ బాక్స్ తీసుకురాలేదా అని, కార్యక్రమం తర్వాత భోజనం ఎలాగా అంటూ ప్రధాని మోదీ నవ్వుతూ పలకరించారు.ఈ రోజు ఎందుకు ప్రత్యేకమైన రోజు అని బాలికలను ప్రధాని మోదీ ప్రశ్నించారు. ఆయన ఎక్కడ జన్మించారని ప్రధాని ఆరా తీశారు. నేతాజీ ఒడిశాలోని కటక్‌లో పుట్టారని విద్యార్థినులు తెలిపారు. ఒడిశాలోని కటక్‌లో ఓ పెద్ద ఫంక్షన్ జరుగుతోందని మోదీ స్వయంగా చెప్పారు. "తుమ్ ముఝె ఖూన్ దో, మైన్ తుమ్హే ఆజాదీ దూంగా!" "నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను" అనే బోస్ నినాదం గురించి ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ప్రధానమంత్రి సూర్యోదయ యోజన గురించి విద్యార్థులకు వివరించారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని 2021లో ప్రతి సంవత్సరం జనవరి 23న శౌర్య దినోత్సవంగా జరుపుకోవాలని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రకటించింది.

## భాగమతి నుంచి బాలాసోర్ వరకు..

# దేశాన్ని కుదిపేసిన రైలు ప్రమాదాలు ఇవే!

గత కొంతకాలంగా రైలు ప్రమాదాలు ప్రయాణికులను కలవరానికి గురి చేస్తున్నాయి. గత కొద్దిరోజులుగా రైళ్లు పట్టాలు తప్పడం.. మంటలు చెలరేగడం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే, బుధవారం ఉత్తరప్రదేశ్‌లోని లక్నో నుంచి మహారాష్ట్రలోని ముంబయికి వెళ్తున్న పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలు జల్గావ్ సమీపంలో ప్రమాదానికి గురైంది. రైలు పచోరా పర్ధాడే స్టేషన్ సమయంలో మంటలు చెలరేగాయని ప్రచారం జరిగింది.

ఆ తర్వాత పలువురు ప్రయాణికులు రైలు నుంచి దూకేశారు. ఓ వైపు రైలు వెళ్తున్న సమయంలోనే కొందరు ప్రయాణికులు దూకడంతో పక్క ట్రాక్‌పై నుంచి వెళ్తున్న కర్నాటక ఎక్స్‌ప్రెస్ వెళ్లడంతో ఢీకొనడంతో పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో దాదాపు 13 మంది వరకు దుర్మరణం పాలవగా.. పలువురు గాయపడ్డారు. గతంలోనూ పలు ఘోర రైలు ప్రమాదాలు జరిగిన విషయం తెలిసిందే. గత కొన్ని సంవత్సరాల్లో జరిగిన రైలు ప్రమాదాలను ఒకసారి పరిశీలిద్దాం..!




6 జూన్ 1981 రోజున బిహార్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. రైలు వంతెన దాటుతుండగా భాగమతి నదిలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 750 మంది దుర్మరణం చెందారు.

20 ఆగస్టు 1995 రోజున ఫిరోజాబాద్ సమీపంలో కాళింది ఎక్స్‌ప్రెస్‌ను పురుషోత్తం ఎక్స్‌ప్రెస్ ఢీ కొట్టింది. ఈ ఘటనలో 305 మంది ప్రయాణికులు చనిపోయారు.

26 నవంబర్ 1998 రోజున జమ్మూతావి ఎక్స్‌ప్రెస్ రైలు పంజాబ్‌లోని ఖన్నా వద్ద పట్టాలు తప్పి ఫ్రాంటియర్ గోల్డెన్ టెంపుల్ మెయిల్ మూడు కోచ్‌లను ఢీకొట్టింది. ఈ ఘటనలో 212 మంది మృతి చెందారు.

2 ఆగస్టు 1999 రోజున కతిహార్ డివిజన్‌లోని గైసల్ రైల్వే స్టేషన్‌లో బ్రహ్మపుత్ర మెయిల్.. స్టేషనరీ అవధ్ అస్సాం ఎక్స్‌ప్రెస్‌ను ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 285 మంది మృతి చెందగా, 300 మంది గాయపడ్డారు.

20 నవంబర్ 2016 రోజున ఇండోర్ రాజేంద్ర నగర్ ఎక్స్‌ప్రెస్ 14 కోచ్‌లు పుఖ్రాయన్ వద్ద పట్టాలు తప్పింది. ఈ ఘోర ప్రమాదంలో 152 మంది ప్రాణాలు కోల్పోయారు. 260 మంది గాయపడ్డారు.

9 నవంబర్ 2002న రఫీగంజ్ వద్ద ధావే నదిపై వంతెనపై హౌరా రాజధాని ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో 140 మంది చనిపోయారు.

23 డిసెంబర్ 1964 రోజున తుఫాను కారణంగా రామేశ్వరం వద్ద పంబన్ ధనుష్కోడి ప్యాసింజర్ రైలు కొట్టుకుపోవడంతో 126 మంది ప్రయాణికులు మరణించారు.

28 మే 2010న ముంబయికి వెళ్తున్న రైలు ఝర్‌గ్రామ్ సమీపంలో పట్టాలు తప్పింది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న గూడ్స్ రైలు ఢీకొట్టడంతో 148 మంది చనిపోయారు.

13 జనవరి 2022 రోజున పశ్చిమ బెంగాల్లోని జాల్పాయ్‌గురిలోని దోమోహని వద్ద రైలు ప్రమాదం చోటు చేసుకుంది. గౌహతి-బికనీర్ రైలు ఐదు నుంచి ఆరుకోచ్‌లు పట్టాలు తప్పడంతో తొమ్మిది మంది చనిపోయారు.

2 జూన్ 2023 రోజున ఒడిశాలోని బాలాసోర్ వద్ద ఘోర ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. బెంగళూరు-హౌరా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, షాలిమార్-చెన్నై సెంట్రల్ కోరమండల్ ఎక్స్‌ప్రెస్, గూడ్స్ రైళ్లు ప్రమాదం బారినపడ్డాయి. ఈ ఘటనలో 233 మంది మృతి చెందగా.. 900 మందికిపైగా గాయపడ్డారు. స్వాతంత్ర్యం జరిగిన అత్యంత ఘోర రైలు ప్రమాదాల్లో ఒకటి.

29 అక్టోబర్ 2023 రోజున ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లాలో ఘోర రైలు ప్రమాదం జరిగింది. కొత్తవలస స్టేషన్ సమీపంలో రెండు ప్యాసింజర్ రైళ్లు ఢీకొన్నాయి. ఈ ఘటనలో 14 మంది మృతి చెందగా, 50 మంది గాయపడ్డారు.

17 జూన్ 2024 రోజున జూన్ 17న, పశ్చిమ బెంగాల్లోని డార్జిలింగ్ జిల్లాలోని రంగపాణి రైల్వే స్టేషన్ సమీపంలో కాంచనజంగా ఎక్స్‌ప్రెస్‌ను గూడ్స్ రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 10 మంది మృతి చెందారు. సిగ్నల్ వ్యవస్థలో లోపం ఇతర కారణాలతో ప్రమాదం జరిగినట్లు విచారణలో తేలింది.

## రాహుల్ గాంధీకి అస్వస్థత



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్య కారణాలతో ఆయన నేడు ఢిల్లీ ఎన్నికల ప్రచారాన్ని కూడా రద్దు చేసుకున్నారు. ఢిల్లీలోని ముస్తఫాబాద్ లో రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాల్సి ఉంది. అయితే వైద్యుల సూచనల మేరకు రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ తెలిపారు. రేపు షెడ్యూల్ ప్రకారం మాదిపూర్ లో ఎన్నికల ర్యాలీ జరుగుతుందని చెప్పారు. భారీ బహిరంగసభలో ఆయన ప్రసంగించే అవకాశం ఉందని తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఏ పార్టీకి మద్దతు ఇవ్వడం లేదని... ఒంటరిగానే పోటీ చేస్తున్నామని చెప్పారు. రిపబ్లిక్ డే తర్వాత రాహుల్, ప్రియాంక సహా ఇతర నేతలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తారని తెలిపారు.

## ముంబై పాఠశాలకు బాంబు బెదిరింపులు



దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని ఓ పాఠశాలకు బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. నగరంలోని జోగేశ్వరి - ఓషివారా ప్రాంతంలో గల పాఠశాల ఆవరణలో బాంబు పెట్టామంటూ ఇవాళ బెదిరింపు మెయిల్ వచ్చింది. బెదిరింపు మెయిల్‌తో వెంటనే అప్రమత్తమైన పాఠశాల యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించింది. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్ డాగ్ స్క్వాడ్ బృందంతో పాఠశాలకు చేరుకుని విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అయితే, ఈ సోదాల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. బెదిరింపు మెయిల్‌ను పంపిన వ్యక్తి అందులో అఫ్జల్ గ్యాంగ్ పేరును ప్రస్తావించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

## కుంభమేళాలో 10 కోట్లకు పైగా భక్తుల పుణ్యస్నానాలు



ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతోన్న కుంభమేళాలో ఇప్పటి వరకు 10 కోట్లమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకకు దేశవిదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. ఈ మేరకు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన పుణ్యస్నానాలపై ప్రభుత్వం ప్రకటనను విడుదల చేసింది. గురువారం రోజున మధ్యాహ్నం వరకు 30 లక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు తెలిపింది. మకర సంక్రాంతి రోజు దాదాపు 3.5 కోట్ల మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారని, 1.7 కోట్ల మంది పౌష్ పౌర్ణిమ వేడుకల్లో పాల్గొన్నట్లు తెలిపింది. పండుగల వేళల్లో భక్తులు భారీగా తరలి వస్తుండటంతో పుణ్యస్నానాలు ఆచరించే ప్రదేశంలో భక్తుల సంఖ్యపై ప్రభుత్వం పరిమితులు విధించింది. మిగిలిన రోజుల్లో ఎలాంటి ఆంక్షలు అమల్లో ఉండవని వెల్లడించింది. కుంభమేళాకు ఈసారి 45 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేసింది. ఇప్పటి వరకు 10 కోట్లకు పైగా భక్తులు వచ్చారు. జనవరి 13న ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు జరగనుంది.

## ఐఫోన్ పర్ఫార్మెన్స్‌లో సమస్యలు.. యాపిల్ సంస్థకు కేంద్రం నోటీసులు



**న్యూఢిల్లీ:** యాపిల్ సంస్థకు ఇవాళ కేంద్రం నోటీసులు ఇచ్చింది. వినియోగదారుల రక్షణకు చెందిన సీసీపీఏ ఆ నోటీసుల్ని రిలీజ్ చేసినట్లు కేంద్ర వినియోగ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. ఐఓఎస్ 18ం సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ వల్ల.. ఐఫోన్లలో సమస్యలు వస్తున్నాయని, దీనిపై వివరణ ఇవ్వాలని కోరుతూ కేంద్ర అథారిటీ యాపిల్ సంస్థకు నోటీసులు జారీ చేసింది. వినియోగదారుల ఫిర్యాదులను పరిశీలించిన తర్వాత.. సీసీపీఏ ద్వారా యాపిల్ సంస్థకు తమ శాఖ నోటీసులు ఇచ్చినట్లు మంత్రి చెప్పారు. తన సోషల్ మీడియా పోస్టులో మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ వల్ల ఉత్పన్నం అవుతున్న టెక్నికల్ సమస్యల గురించి యాపిల్ సంస్థ వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. ఐఫోన్ల పర్ఫార్మెన్స్‌పై నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదులు అందినట్లు మంత్రి చెప్పారు. తాజా నోటీసులతో భారత్‌లో వ్యాపారాలు నిర్వహిస్తున్న మేటి టెక్నాలజీ సంస్థలపై ప్రభుత్వం నిఘా పెట్టినట్లు అంచనా వేస్తున్నారు.



# మరో వెబ్‌సిరీస్‌లో సమంత

తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో ఒకరు సమంత. సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. సమంత క్రిస్మస్, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం యూఎస్ టూర్‌లో ఉన్న విషయం తెలిసిందే. యూఎస్‌లో తన వర్కవుట్ సెషన్‌తోపాటు ఇతర కార్యకలాపాల గురించి అప్‌డేట్స్‌ను నెట్టింట షేర్ చేసుకుంది. అయితే సామ్ తన లాంగ్ ట్రిప్ వెకేషన్ ముగించుకొని ఇండియాకు తిరిగొచ్చేసింది. బుధవారం చెన్నై, ముంబైలో జరిగిన ఈవెంట్స్‌లో పాల్గొన్నది. చెన్నైలోని సత్యభామ యూనివర్సిటీలో వరల్డ్ పికిల్‌బాల్ లీగ్ కోసం చెన్నై సూపర్ చాంప్స్ జెర్సీని లాంచ్ చేసింది. ఈవెంట్ ముగిసిన తర్వాత ముంబైకి పయనమైంది. మళ్లీ చాలా కాలం తర్వాత తన కొత్త వెబ్ సిరీస్ వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది. ఇప్పుడీ అప్‌డేట్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు సామ్ అభిమానులు. విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు.

# వర్మకు అంధేరీ కోర్టు షాక్

## మూడు నెలల జైలుశిక్షతోపాటు రూ.3.72 లక్షల జరిమానా విధిస్తూ తీర్పు



సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు అంధేరీ కోర్టు షాక్ ఇచ్చింది. చెక్ బౌన్స్ కేసులో ఆర్జీవీ మూడు నెలల జైలు శిక్షను విధించింది. అంతే కాకుండా 3.72 లక్షలు నష్టపరిహారం చెల్లించాల్సిందేనని కోర్టు స్పష్టం చేసినట్టుగా తెలుస్తోంది. 2018లో మహేష్ చంద్ర మిశ్రా వేసిన ఈ కేసులో భాగంగా కోర్టు నేడు ఈ విధంగా తీర్పునిచ్చింది. మరి వర్మ దీనిపై ఎలా రియాక్ట్ అవుతాడో చూడాలి. గత ఏడేళ్లు కోర్టులో వాదనలు జరుగుతూనే ఉన్నాయట. కానీ వర్మ మాత్రం ఏనాడూ కోర్టులో హాజరు కాలేదని సమాచారం. దీంతో ఆగ్రహించిన కోర్టు వర్మకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసి ఇలా తీర్పుని ఇచ్చింది. వర్మ ప్రస్తుతం కమ్ బ్యాక్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. రీసెంట్‌గానే సత్య రీ రిలీజ్ సందర్భంగా వర్మ రియలైజ్ అయ్యాడు. తాను ఇంత గొప్ప సినిమాల్ని తీశానంటే నమ్మబుద్ధి కావడం లేదని, తనకు పరిశ్రమ ఇచ్చిన అవకాశాల్ని ఉపయోగించుకోలేదని, మధ్యలో పిచ్చి పిచ్చి చిత్రాలన్నీ చేశానని వర్మ పశ్చాతాపడ్డాడు. ఇక తాను మంచి చిత్రాలే తీస్తానని చెప్పుకొచ్చాడు. ఈ క్రమంలోనే సిండికేట్ అనే ఓ కొత్త మూవీ గురించి ప్రకటించాడు. టైటిల్‌తో పాటుగా సినిమా కాన్సెప్ట్‌ను కూడా పంచుకున్నాడు. క్రైమ్ ఎప్పుడూ అంత కాదని, రూపం మార్చుకుంటుందని, మనుషులే జంతువుల కంటే క్రూరమైన వాళ్లు అనే కాన్సెప్టులతో సిండికేట్ సినిమా ఉంటుందని వర్మ చెప్పుకొచ్చాడు. చూస్తుంటే మళ్లీ సర్కార్, సత్య రేంజ్‌లో మూవీని వర్మ ప్లాన్ చేసినట్టుగా కనిపిస్తోంది. త్వరలోనే సిండికేట్ కాస్ట్ అండ్ క్రూ గురించి ప్రకటిస్తానని వర్మ తెలిపాడు. మరి వర్మ మాటలు ఇప్పుడు నిర్మాతలు నమ్మే స్థితిలో ఉన్నారా? అసలు వర్మ చిత్రాలు అంటే ఆడియెన్స్ చూస్తారా? అన్నది అనుమానమే. గత కొన్నేళ్లుగా పిచ్చి, అడల్ట్, పనికి రాని చిత్రాలు తీస్తూ వర్మ తన ఇమేజ్‌ను తానే సర్వ నాశనం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ కేసుకు సంబంధించి ట్విట్టర్ వేదికగా స్పందించారు వర్మ. నా మీద అంధేరి కోర్టు విధించిన శిక్షకు సంబంధించి నేను క్లారిటీ ఇవ్వాలి అనుకుంటున్నాను.. ఇది 7 ఏండ్ల క్రితం నాటి విషయం. నా మాజీ ఉద్యోగితో ? 2.38 లక్షల వివాదానికి సంబంధించినది. నా న్యాయవాదులు ఈ ఫిర్యాదుపై విచారణ జరుపుతున్నారు. కేసు ప్రస్తుతం కోర్టులో ఉన్నందున దీని గురించి ఇంతకంటే ఏం చెప్పలేను అంటూ ఆర్జీవీ రాసుకోచ్చాడు.

# ఇప్పటికీ టాప్ ట్రెండింగ్ లో పవర్ స్టార్ సాంగ్!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నిధి అగర్వాల్ హీరోయిన్ గా దర్శకుడు జ్యోతి కృష్ణ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం హరిహర వీరమల్లు కోసం అందరికీ తెలిసిందే. పాన్ ఇండియా సినిమాగా అనౌన్స్ చేయగా ఇపుడు సినిమా ముగింపు దశల్లో ఉంది. అయితే ఈ సినిమా నుంచి రీసెంట్ గానే పవన్ పాడిన మాట వినాలి సాంగ్ రిలీజ్ కి రాగా దీనికి భారీ రెస్పాన్స్ వచ్చింది.మొన్న 17న రిలీజ్ కి వచ్చిన ఈ సాంగ్ ఇప్పటికీ యూట్యూబ్ లో తెలుగు వెర్షన్ టాప్ లో ట్రెండ్ అవుతుంది. ఇలా ఏకంగా 130 గంటలకి పైగా ఈ సాంగ్ ట్రెండ్ అవుతూ ఉండడం విశేషం. మొత్తానికి అయితే పవన్, కీరవాణిల మొదటి సాంగ్ చార్ట్ బస్టర్ అయ్యిందని చెప్పవచ్చు. ఇక ఈ చిత్రానికి ఏ ఎం రత్నం నిర్మాణం వహిస్తుండగా ఈ మార్చ్ 28న గ్రాండ్ గా రిలీజ్ కి తీసుకురాబోతున్నారు.

# రానా గేమ్ ఆన్.. పర్ఫెక్ట్ టైమింగ్..!



దగ్గుబాటి వారసుడు రానా సినిమాల విషయంలో కాస్త స్పీడ్ తగ్గించాడు. 2022 లో విరాట పర్వం సినిమా తర్వాత ఏవో ఒకటి రెండు సినిమాలు అది కూడా గెస్ట్ రోల్ లాగా చేశాడు తప్ప లీడ్ రోల్ చేసింది లేదు. లాస్ట్ ఇయర్ కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ వేటయ్యన్ సినిమాలో నటించాడు రానా. ఐతే ఆ సినిమా వల్ల పెద్దగా వచ్చింది ఏమి లేదు. రానా సినిమాల విషయంలో చేస్తున్న ఈ లేట్ వల్ల దగ్గుబాటి ఫ్యాన్స్ ఆందోళనలో ఉన్నారు.రానా లీడ్ రోల్ లో తేజ డైరెక్షన్ లో రాక్షస రాజా సినిమా చేయాల్సి ఉంది. కానీ ఆ ప్రాజెక్ట్ ఎందుకో ఆగిపోయింది. మరోపక్క గుణశేఖర్ తో చేయాల్సిన హిరణ్యకశ్యప సినిమా కూడా హోల్డ్ లో ఉంది. ఆ సినిమా త్రివిక్రం ఆధ్వర్యంలో చేసేలా ప్లాన్ చేస్తున్నాడు రానా. ఐతే లేటెస్ట్ గా ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లో రానా లీడ్ రోల్ లో ఒక సినిమా రాబోతుందని చర్చ మొదలైంది. హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా హిట్ అందుకున్న డైరెక్టర్ ప్రశాంత్ వర్మ బాలీవుడ్ స్టార్ రన్ వీర్ సింగ్ తో బ్రహ్మ రాక్షస సినిమా ప్లాన్ చేశాడు. ప్రశాంత్ వర్మ, రన్ వీర్ సింగ్ ఇద్దరు కలిసి కొద్దిరోజులు వర్క్ షాప్ కూడా నిర్వహించారు. ఐతే ఏమైందో ఏమో కానీ సడెన్ గా ఆ ప్రాజెక్ట్ నుంచి రణ్ వీర్ సింగ్ బయటకు వచ్చేశాడు. క్రియేటివ్ డిఫరెన్సెస్ వల్ల హీరో వెనక్కి తగ్గినట్టు చెప్పుకున్నారు. ఐతే ఇప్పుడు ఆ బ్రహ్మ రాక్షస ప్రాజెక్ట్ రానా దగ్గరకు వచ్చినట్టు తెలుస్తుంది. రానా ప్రశాంత్ వర్మ మధ్య స్టోరీ డిస్కషన్స్ జరిగాయట. దాదాపు సినిమా ఓకే అయినట్టే అని టాక్. ప్రశాంత్ వర్మతో రానా సినిమా చేస్తే మాత్రం ఆ సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని చెప్పొచ్చు. ప్రశాంత్ వర్మ ప్రస్తుతం ఖాళీతో పాటు నందమూరి మోక్షజ్ఞ సినిమా చేస్తున్నాడు. ఈ ప్రాజెక్ట్ లు పూర్తి చేశాకే రానా బ్రహ్మ రాక్షస సెట్స్ మీదకు వెళ్తుందని చెప్పొచ్చు. పాన్ ఇండియా లెవెల్ లో స్పెషల్ రోల్స్ తో సూపర్ క్రేజ్ తెచ్చుకున్న రానాకి ఒక సాలిడ్ సినిమా పడితే మాత్రం ఒక రేంజ్ కి వెళ్లే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు.



# ఇంకా హార్డ్‌వర్క్ చేయి

## డైరెక్టర్ అనిల్ రావిపూడికి చిరంజీవి సలహా

సినిమాకు బ్లాక్ బస్టర్ సక్సెస్ దక్కడంతో దర్శకుడు అనిల్ రావిపూడి పోస్ట్ రిలీజ్ ప్రమోషన్స్‌తోనూ దూసుకు పోతున్నారు. సినిమా విడుదల తర్వాత వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో అనిల్ రావిపూడి మాట్లాడుతూ సినిమా కోసం తాను అనుకున్న నటీనటులను, సాంకేతిక నిపుణులను తీసుకున్నాను. ఎక్కడా రాజీ పడాల్సిన అవసరం రాలేదని అన్నారు. నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ గారు తనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చారని, బడ్జెట్ విషయంలో తాను అనుకున్న దానికి వారు ఓకే చెప్పారని అన్నారు. నిర్మాతలు తనపై చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ వారు ఎన్నో గొప్ప విజయాలను అందుకున్నారు, నాపై వారు చూపించే అభిమానంతో అలా మాట్లాడారని చెప్పుకొచ్చారు. అనిల్ రావిపూడి తదుపరి సినిమాను మెగాస్టార్ చిరంజీవితో చేయబోతున్న విషయం తెల్సిందే. కనుక సంక్రాంతికి వస్తున్నాం సినిమాపై మెగాస్టార్ రియాక్షన్ ఏమై ఉంటుంది అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి ఆ విషయమై స్పందిస్తూ... చిరంజీవి గారు ఊర్లో లేరు. ఆయన సినిమా రిజల్ట్ గురించి తెలిసి నాకు మెసేజ్ చేశారు. చాలా సంతోషంగా ఉంది, మన సినిమాకు ఇంకా ఎక్కువ హార్డ్ వర్క్ చేయి అని చెప్పారు. సినిమా చూసి ఉంటే తప్పకుండా ఫోన్ చేసి మరిన్ని విషయాలను ఆయన చెప్పేవారు. ఈ సినిమా ఫలితంతో ఆయన చాలా సంతోషంగా ఉన్నారని అనిల్ రావిపూడి పేర్కొన్నారు.

# పెళ్లి, తిరుపతి, ముగ్గురు పిల్లలు... జాన్వీ ఫ్యూచర్ ప్లాన్



అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో అడుగు పెట్టి చాలా కాలం అవుతోంది. టాలీవుడ్ ప్రేక్షకుల ఎదురు చూపులకు తెర దించుతూ 'దేవర' సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. బాలీవుడ్‌లో దక్కని హిట్ టాలీవుడ్‌లో జాన్వీ కపూర్‌కి దక్కింది. జాన్వీ కపూర్ ప్రస్తుతం రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. ఇంకా పలు తెలుగు సినిమాల నుంచి ఆఫర్‌లు వస్తున్నా ఈ అమ్మడు మాత్రం హిందీ సినిమాలపై ఎక్కువ దృష్టి పెట్టింది. ఇప్పటికే పలు సార్లు జాన్వీ కపూర్ తన పెళ్లి గురించి మాట్లాడింది. తాను తిరుపతిలో పెళ్లి చేసుకుంటాను అంటూ గతంలోనే జాన్వీ కపూర్ చెప్పుకొచ్చింది.తాజాగా కరణ్ జోహార్ టాక్ షోలో జాన్వీ కపూర్ మరోసారి పాల్గొంది. ఆ సమయంలో జాన్వీ కపూర్ మాట్లాడుతూ తాను పెళ్లి చేసుకోవాలని ఇప్పుడు అనుకోవడం లేదు. కానీ కచ్చితంగా తాను తిరుమలలో పెళ్లి చేసుకుని ముగ్గురు పిల్లలతో కలిసి తిరుమలలోనే సెటిల్ అవ్వాలి అన్నది కోరిక. పెళ్లి తర్వాత సినిమాలకు గుడ్ బై చెప్పి భర్త, పిల్లలతో తిరుమలలో ఉంటూ, ప్రతి రోజూ అరటి ఆకులో అన్నం తింటూ, గోవిందా గోవిందా అని స్మరించుకుంటూ జీవితాన్ని సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను. ఆ సమయంలో మణిరత్నం సినిమాల్లోని సాంగ్స్ ఉండాలని ఆశ పడుతున్నాను అంది.జాన్వీ కపూర్ కి ముగ్గురు పిల్లల కోరిక విచిత్రంగా ఉందంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. ఈమధ్య కాలంలో ఎక్కువ శాతం మంది స్టార్స్, సెలబ్రిటీలు, సాదారణ జనాలు అంతా ఇద్దరు పిల్లలను కోరుకుంటున్నారు. కానీ జాన్వీ కపూర్ మాత్రం ముగ్గురు పిల్లలను కోరుకోవడం ఒకింత ఆశ్చర్యంగా ఉందని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో జాన్వీ కపూర్ కోరికల గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. హీరోయిన్‌గా మంచి జోరు మీదున్న జాన్వీ కపూర్ ఒక వయసు వచ్చి, ఆఫర్లు తగ్గిన తర్వాత సినిమా ఇండస్ట్రీకి దూరం అయ్యి పెళ్లి చేసుకుని తిరుమలలో జీవితాన్ని గడపడం పెద్ద కష్టం కాకపోవచ్చు. అయితే ఫ్యామిలీతో ఆమె నిజంగానే తిరుమలలో ఉంటుందా అనేది అనుమానమే.